కర్నూలు | నంద్యాల
వార్త
12 అక్టోబర్ , 2024 శనివారం పేజీలు 4

రాష్ట్ర ప్రభుత్వంచే శ్రీశైల మల్లన్నకు పట్టువస్త్రాలు

శ్రీశైలంప్రాజెక్టు,అక్టోబర్11,ప్రభాతవార్త
శ్రీగిరి మహాపుణ్యక్షేత్రంలో వైభవంగా జరుగుతున్న దసరా మహోత్సవాలను పురస్కరించుకోని శుక్రవారంనాడు రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఏపి దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డారాజశేఖర్‌రెడ్డి, దేవదాయశాఖ కమీషనర్ ఎస్.సత్యనారాయణలు సంయుక్తంగా శ్రీస్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించారు. ఈ సమర్పణలో ముందుగా ఆలయ రాజగోపురం వద్ద పట్టువస్త్రాలకు ప్రత్యేక పూజాదికాలు నిర్వహించబడ్డాయి. తరువాత మేళతాళాలతో మంత్రి, ఏమ్మెల్యే, కమీషనర్‌ను ఆలయ ప్రవేశం చేసి వేదపండింతులు, అర్చకస్వాములు మ ంత్రోచ్చారణలతో వస్త్రసమర్పణ చేసారు.ఎంతో చారిత్రక ప్రసిద్ది పొందిన శ్రీశైల క్షేత్రంలో ఎందరో చక్రవర్తులు, రాజులు,రాజకుటుంబీకులు మొదలైన వారు ఆయా ఉత్సవ సందర్భాలలో శ్రీస్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించేవారని ప్రతీతి.ఈ సంప్రదాయాన్ని అనుసరించే రాష్ట్ర ప్రభుత్వం ఏటా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలోనూ మరియు దసర మహోత్సవాలలోను పట్టువస్త్రాను ఆనవాయితీగా సమర్పించడం జరుగుతోంది.ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ దంతులూరి పెద్దిరాజు, అర్చకస్వాములు, అధికారులు, వేదపండింతులు తదితరులు పాల్గోన్నారు.

జిల్లాలో 105 షాపులకు.. 2155 మంది పోటీదారులు

: మద్యం టెండర్ల ద్వారా జిల్లానుండి 43కోట్లు రెవెన్యూ
: నంద్యాల పరిధిలో 24 షాపులకు అత్యధికంగా 713 దరఖాస్తులు

నంద్యాల, అక్టోబరు 11,ప్రభాతవార్తప్రతినిధి
రాష్ట్ర ప్రభుత్వం పాత మద్యం పాలసీని రద్దు చేసి నూతన మద్యం విదానమునకు శ్రీకారము చుట్టి టెండర్ల ద్వారా మద్యం విక్రయాలు నిర్వహించాని టెండర్లు ఆహ్వానము కలికింది వాటి గడువు శుక్రవారము రాత్రి 7గంటలకు ముగిశాయి.అందులో శుక్రవారము గడువు ముగిసే సమయానికి 105 షాపులకు గారు 2155 దరఖాస్తులు అందాయని చెప్పారు. అందులో ఒక క్ నంద్యాలపరిదికి మాత్రమే 24షాపులకు గాను 713 మ ంది టెండర్లు డాఖలు చేశారని చెప్పారు. జిల్లాలోని 7 నియోజకవర్గాల వారిగా నంద్యాలలో 24షాపులకు గారు 713 దరఖాస్తులు వసూలు అయిన రుసుం29.7కోట్లు, నందికోట్కూరులో మొత్తం 10షాపులు181 మంది టెండరు వేశారు వీరి నుండి ప్రభుత్వానికి 18.1కోట్లు, అళ్లగడ్డ నియోజక వర్గంలో 19షాపులకు గాను 325 దరఖాస్తులు అందాయని వాటి కోసం 17.1కోట్లు,బనగానపల్లె నియోజక వర్గంలో 12షాపులకుగాను 168దరకాస్తులు వచ్చాయని వాటి కోసం 14.0కోట్లు డోన్‌లో16షాపులకుగాను 370 దరకాస్తులు వీటిద్వారా 23.1కోట్లు,కోవెకుంట్లలో 11షాపులకు గాను 150దరఖాస్తులు వీటిద్వారా 13.6కోట్లు అత్మకూరులో 13షాపులకు గాను 248దరకాస్తులు వీటి ద్వారా రూ 19.1కోట్లు వసలూ అయ్యాయి

చెడుపై.. మంచి సాధించిన విజయానికి ప్రతీక 'విజయ'దశమి..!

"అయిగిరినందిని నందితమేదిని
విశ్వవినోదిని నందినుతే..
గిరివరవింధ్య శిరోధి నివాసిని విష్ణువిలాసిని
జిష్ణుతే..
భగవతి హే శితి కంఠ కుటుంబిని భూరి
కుటుంబిని భూరి కృతే..
జయ జయ హే మహిషాసుర మర్థిని
రమ్యక వర్ధిని శైలసుతే..
సురవర వర్షిణి దుర్ధరధర్షిణి దుర్ముఖమర్షిణి
హర్షరతే..
త్రిభువన పోషిణి శంకర తోషిణి కిల్బిషమోషిణి
ఘోష రతే..
దనుజ నిరోషిణి దితిసుతరోషిణి దుర్మదశోషిణి
సింధు సుతే..
జయ జయ హే మహిషాసుర మర్థిని
రమ్యకవర్థిని శైలసుతే"..

- దుర్గుణాలపై విజయం సాధించడమే 'విజయదశమి'..
- మనిషి లోని సద్గుణమే ఆయుధం..
- ఆత్మీయతలకు ఆలంబన దసరా..
- నేడు విజయదశమి..(దసరా)

మానవుడు తనలో ఉండే కామ, క్రోధ, కోపతాపాల వంటి లక్షణాలను అదుపులో ఉంచుకోగలిగితే విజయం సాధించవచ్చునన్నది దసరా పండుగ ఉద్దేశ్యం.. చెడును వదిలి మంచి మార్గంలో నడుస్తూ మానవతా విలువలను కాపాడుతూ స్త్రీలను గౌరవించేలా ఈ పండుగ సూచిస్తుంది.. ముఖ్యంగా ప్రేమానురాగాలకు ఆసరాగా ఈ దసరా పండుగ నిలుస్తోంది.. తెలుగునాట సంప్రదాయాలు బాటలు సరిచేసే పెద్ద పండుగ దసరా.. ఇంటిల్లిపాదీ సుఖ సంతోషాలతో అలరారే రోజు ఇది.. ఊరేదైనా, ఉద్యోగమేదైనా సొంతగడ్డకు అరుదెంచే తరుణమిది.. గతంతో పోలిస్తే దసరా సంబరాలు కాస్త తగ్గినా.. ఆ వాసన తరగనిదంటే చెప్పనలవికానిదే.. తెలుగు వారికి ప్రీతి పాత్రమైన ముఖ్య పండుగల్లో అగ్రభాగంలో నిలిచే దసరా అంటేనే అంతులేని అనుభూతి పొందుతారు. మన పల్లెల్లో ఆ వాతావరణం అలా చెరగని ముద్ర వేసుకుంది. ఈ నాటికి ఊళ్లల్లో ప్రభలు, పిండివంటల సమాహారం ప్రత్యక్షంగా చూస్తూనే ఉన్నాం. పట్టణాలు, నగరాలుగా అభివృద్ధి చెందుతున్న ఈ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో మాత్రం ఈ పండుగ జరుపుకునే తీరే వేరు...

కోసిగి, ప్రభాతవార్త :

• వివరాలు 2లో

పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఆయుధ పూజ....

- జిల్లా ఎస్పీ జి.బిందు మాదవ్

కర్నూలు విద్య, అక్టోబర్ 11, ప్రభాతవార్తః
జిల్లా ప్రజలందరికి, పోలీస్ అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ బిందు మాదవ్ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ప్రతి ఏటా అనవాయితీగా చేపట్టే ఆయుధ పూజను జిల్లా పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో జిల్లా ఎస్పీ దంపతులు నిర్వహించారు. పోలీస్ ఆయుధ గారంలో పోలీసులు వినియోగించే ప్రతి ఆయుధాన్ని అలంకరించారు. దుర్గాదేవి చిత్రపటానికి, జమ్మిచెట్టుకు, పోలీస్ వాహనాలకు పూజలు చేశారు. విజయాలకు చిహ్నమైన ఈవిజయదశమి అన్నిరంగాల్లో అందరికి విజయం చేకూర్చాలని, సుఖ సంతోషాలతో ఆనందంగా దసరా పండుగను జరుపుకోవాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. కార్యక్రమంలో సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ ఎం మహేష్‌కుమార్, కర్నూల్ డిఎస్పీ జె బాబు ప్రసాద్, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ సిఐ ప్రసాద్, ఆర్ఐలు నారాయణ, సోమశేఖర్ నాయక్, జావేద్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు, ఆర్ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు అర్థరాత్రి దేవరగట్టులో... శ్రీ మాలమల్లేశ్వర స్వామి.. జైత్రయాత్ర..!

- జైత్రయాత్రకు లక్షలాదిగా తరలిరానున్న భక్తులు
- 800మంది పోలీసులతో భారీ బందోబస్తు
- 100కుపైగా సిసి కెమెరాలు,5డ్రోన్ కెమెరాలతో దేవరగట్టులో ప్రత్యేక నిఘా..

ఆలూరు,అక్టోబరు 11,ప్రభాతవార్త
రాష్ట్రంలోనే ఎంతో ప్రసిద్ధిగాంచిన కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలోని హోళగుంద మండలం నెరణికి,నెరణికి తాండ,కొత్తపేట,దేవరగట్టులో ఎత్తైన కొండ గుహలో గిరిపై వెలసిన శ్రీ మాలమల్లేశ్వర స్వామి బన్ని ఉత్సవాలు నేడు అర్థరాత్రి (విజయదశమి)రోజున అత్యంత వైభవంగా జరుగుతుంది. ఈ నెల 7వ తేదీన శ్రీ మాలమల్లేశ్వర స్వామి బన్ని ఉత్సవాలు కంకణాధారణ కార్యక్రమంతో ప్రారంభమయ్యాయి. బన్ని ఉత్సవాల్లో భాగంగా నేడు అర్థరాత్రి శ్రీ మాలమల్లేశ్వర స్వామి మాంగళ్యధారణ,కళ్యాణోత్సవం,జైత్ర యాత్ర,ముళ్లబండ పాదాల తప్ప,రక్షపడి మీదుగా శమీవృక్షం చేరుట,(శమీపూజ),ఆదివారం ఉదయం భవిష్యవాణి అనంతరం శ్రీ మాలమల్లేశ్వర స్వామి ఉత్సవ మూర్తులు సింహాసన దేవాలయంలో కొలువుదీరుట తదితర కార్యక్రమాలు ఎంతో భక్తిశ్రద్ధలతో అశేష భక్తజనుల మధ్య నిర్వహిస్తారు. అర్థరాత్రి జరిగే బన్ని ఉత్సవాలను తిలకించేందుకు ఆంధ్రా భక్తులే కాకుండ కర్ణాటక,తమిళనాడు,మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుండి లక్షలాది మంది భక్తులు ఈ వేడుకలను తిలకించేందుకు విచ్చేయనున్నారు. వచ్చిన భక్తాదులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ ఉండేందుకు ఆలయ కమిటీ నిర్వాహకులతో పాటు అన్ని శాఖల అధికారులు అన్ని సౌకర్యాలు కల్పించనున్నారు. దేవరగట్టులో విద్యుత్ సౌకర్యంలో ఎలాంటి అంతరాయం కలుగకుండ నిరంతరంగా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేశారు. దేవరగట్టులో 800మంది పోలీసులతో భారీ బందోబస్తు చేపట్టనున్నారు. బన్ని ఉత్సవాలలో భక్తుల మీద ఎవరైనా దివిటీలు,కర్రలు విసరడం,అల్లర్లకు పాల్పడితే అట్టివారిని గుర్తించేందుకు దేవరగట్టులో అన్ని వైపులా 100సిసి కెమెరాలు5డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఉంచారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై జిల్లా పోలీసు యంత్రాంగం గట్టి నిఘా ఏర్పాటు చేయనుంది. గత పదిరోజుల నుండి దేవరగట్టు చుట్టుపక్కల గ్రామాల్లో రెవెన్యూ,పోలీసు శాఖల సమన్వయంతో ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు అవగాహన సదస్సులు నిర్వహించారు. బన్ని ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రతిఒక్కరు సహకరించాలని, భక్తులలో మార్పు రావాలని,రింగు కర్రల సమరానికి స్వస్తిపలికి ప్రతిఒక్కరు తమ కుటుంబంతో సుఖసంతోషాలతో బన్ని ఉత్సవాలు జరుపుకోవాలని జిల్లా అధికారులు అవగాహన సదస్సులో పేర్కొన్నారు. అయితే గత ఏడాది కంటే ఈ ఏడాది బన్ని ఉత్సవాలు తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరానున్నారు.

సిద్ధిదాయిని అలంకారంలో అమ్మవారు

: అశ్వ వాహనంపై శ్రీస్వామిఅమ్మవార్లు

శ్రీశైలంప్రాజెక్టు,అక్టోబర్11,ప్రభాతవార్త
దసర మహోత్సవాలలో భాగంగా తొమ్మిదవ రోజైన శుక్రవారంనాడు ఉదయం అమ్మవారికి ప్రాతకాల పూజలు, విశేషకుంకుమార్చనలు, నవావరణార్చనలు, జపానుష్టానాలు, పారాయణలు, సూర్యనమస్కారములు, చండీహోమం, పంచాక్షరి, బ్రామరి, బాల జపానుష్టానములు, చండీ పారాయణ, చతుర్వేదపారాయణలు, కుమారి పూజలు జరిపించబడ్డాయి. అనంతరం రుద్రహోమం, రుద్రయాగాంగజపములు, రు ద్రపారాయణలు జరిపించబడ్డాయి. అదేవిధంగా ఈసాయంకాలం జపములు, పారాయణలు, నవావరణార్చన, కుంకుమార్చన, చండీ హోమం జరిపించ బడ్డాయి. రాత్రి 9.00గంటల నుండి కాళరాత్రిపూజ, అమ్మవారి ఆస్థాన సేవ, నువాసినీపూజలు జరిగాయి.
కుమారిపూజ: దసర మహోత్సవాలలో భాగంగా ప్రతీరోజు కుమారి పూజలు నిర్వహించడం జరుగుతోంది. ఈ కుమారిపూజలో రెండుసంవత్సరాల నుంచి పదిసంవత్సరాల వయస్సు ఉన్న బాలికలను పూలు, పండ్లు,నూతన వస్త్రాలను సమర్పించి పూజించడం జరుగుతోంది.కుమారిపూజ నవరాత్రి ఉత్సవాలలో ఒక ముఖ్యమైన సంప్రదాయం.
సిద్ధిదాయినీ అలంకారంలో అమ్మవారు:
ఈ నవరాత్రి మహోత్సవాలలో చేయబడుతున్న నవదుర్గ అలంకారంలో భాగంగా శ్రీఅమ్మవారి ఉత్సవమూర్తిని సిద్ధిదాయిని స్వరూపంలో అలంకరింపజేయడం జరిగింది.సిద్ధిదాయినీదేవి అమ్మవారు చతుర్భుజాలను కలిగి ఉండి కుడివైపున చక్రము,గద,ఎడవవైపున శంఖము,పద్మాలను ధరించి ఉంటుంది. ఈ దేవిని ఉపాసించడం వల్ల అణిమ,మహిమ,లఘిమ,మొదలగు అష్ట(ఎనిమిది)సిద్ధులను పొందవచ్చునని చెప్పబడింది. సర్వదేవతలు, యక్షులు, గంధర్వులు, ఈ దేవిని సదా సేవిస్తుంటారని పండింతులు పేర్కొంటున్నారు. ఈ అమ్మవారిని పూజించడం వల్ల కోరిన కోర్కెలన్నీ

నెరవేరుతాయని చెబుతారు.
అశ్వవాహనంపై శ్రీస్వామిఅమ్మవార్లు: ఈ ఉత్సవాలలో శ్రీస్వామిఅమ్మవార్లకు నిర్వహిస్తున్న వాహనసేవలలో భాగంగా శుక్రవారంనాడు అశ్వవాహనసేవ జరిపించ బడింది. ఈ వాహనసేవలో శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరిపంజేసి, అశ్వవాహనంపై వేంచేపు చేయించి పూజాదికాలు చేయబడ్డాయి.అనంతరం ఆలయ గంగధర మండపం నుండి గ్రామోత్సవం నిర్వహించడం జరిగింది. శ్రీస్వామిఅమ్మవార్ల గ్రామోత్సవంలో పలు జానపద కళారూపాల ప్రదర్శనలు ఏర్పాటు చేయబడ్డాయి.ఇందులో భాగంగా నాధస్వరం,కేరళ చండీ మేళం,కొమ్ముకోయ నృత్యం,ధయ్యం,(సంప్రదాయ నృత్యం) విళక్కు (సంప్రదాయ నృత్యం) స్వాగత నృత్యం, (సంప్రదాయనృత్యం), కోలాటం,రాజభటుల వేషాలు,జానపద పగటి వేషాల ప్రదర్శన,అశ్వ ప్రదర్శన, ధమురుకం, చిడతలు,శంఖం,అమ్మవారి వేషం,తప్పెట చిందు,డోలు విన్యాసం,వీరభద్ర డోలుకుణిత కన్నడ జానపద కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి దంతులూరి పెద్దిరాజు దంపతులు,అధికారులు,అర్చకస్వాములు,వేదపండింతులు ,భక్తులు,అయా రకాల కళా బృందాలు,పెద్ద సంఖ్యాలో పాల్గోన్నారు.

మంత్రి నారా లోకేష్‌ను కలిసిన ఎమ్మెల్యే

నందికొట్కూరుటౌన్, అక్టోబర్ 11, ప్రభాతవార్త :
రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌ను శుక్రవారం నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య విజయవాడలో కలిశారు. ఈ మేరకు నందికొట్కూరు నియోజక వర్గంలో చేపట్టబోయే అభివృద్ధి పనులపై మంత్రితో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్తా జయసూర్య మాట్లాడుతూ నందికొట్కూరు నియోజకవర్గం నీటి వనరులకు కేంద్ర బిందువే అయినా ఈ ప్రాంత రైతాంగానికి సాగునీటి వసతి అంతంత మాత్రమే ఉందని, అత్యధికంగా వ్యవసాయంపై అధారపడి ఉన్న రైతాంగానికి సాగునీటి వసతి కల్పిస్తే నందికొట్కూరు అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని అన్నారు. అదేవిధంగా నందికొట్కూరు నియోజకవర్గంలో ఉన్న అన్ని మండలాలకు సంబంధించి ఒకే చోట ప్రభుత్వ కార్యాలయాలు, పోలీసు సర్కిల్ ఉండాలని

కోరారు. ప్రస్తుతం నందికొ ట్కూరు, పగిడ్యాల, జూపాడుబంగ్లా, మిడుతూరు మండ లాలకు సంబంధించి మాత్రమే నందికొ ట్కూరు నియోజకవర్గ కేంద్రంలో పనులు జరుగుతున్నాయని, ఇదే నియోజకవర్గం కింద ఉండే పాములపాడు, కొత్తపల్లె మండ లాలకు సంబంధించి మరో నియోజక వర్గమైన అత్మకూరు ప్రభుత్వ కార్యాలయా లకు ప్రజలు వెళ్లాల్సి వస్తుందన్నారు. అలా కాకుండా నియోజకవర్గం మొత్తాన్ని ఒకే గొడుగు కిందకు చేర్చి పాలన అంతా నియోజకవర్గ కేంద్రంలో జరిగేలా చర్యలు తీసుకుంటే ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం దక్కుతుందన్నారు.

జిల్లా ప్రజలకు, పోలీసులకు విజయ దశమి శుభాకాంక్షలు

- జిల్లా ఎస్పీ బిందు మాదవ్

కర్నూలు విద్య, అక్టోబర్ 11, ప్రభాతవార్తః
జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి పోలీస్ కుటుంబ సభ్యులకు కర్నూలు జిల్లా ఎస్పీ జి బిందు మాదవ్ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. విజయాలకు చిహ్నమైన ఈ విజయదశమి అన్ని రంగాల్లో అందరికి విజయం చేకూరాలని, సుఖ సంతోషాలతో ఆనందంగా దసరా పండుగను జరుపుకోవాలని ఈసందర్భంగా జిల్లా ఎస్పీ అకాంక్షించారు.

ఎన్నికల వాగ్ధానాలను నేరవేర్చుకుంటూ వస్తున్నాం: ఏమ్మెల్యే బుడ్డా

శ్రీశైలంప్రాజెక్టు,అక్టోబర్11,ప్రభాతవార్త
ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలను ఒక్కోక్కటిగా నేరవేర్చుకుంటూ ప్రజల వద్దకు వస్తున్నామని శ్రీశైలం నియోజకవర్గం ఏమ్మెల్యే బుడ్డారాజశేఖర్‌రెడ్డి సుండిపెంటలో శుక్రవారంనాడు పునర్ధుఘాటించారు.ప్రజా సమస్యల పరిస్కార వేదికలో సుండిపెంటలోని ప్రభుత్వ వైద్యశాలను సందర్శించి స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తదనంతరం వైద్యులతో సంబాషించారు.తదుపరి ఏపి విధ్యుత్ ఉత్పత్తి అతిధి గృహంకు చేరుకోని అక్కడ ప్రజా సమస్యల పరిస్కార వేదికను ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రజల నుండి అనేక విధాలైన వినతిపత్రాలను తీసుకోవడం జరిగింది.తదుపరి విలేఖర్లతో మాట్లాడుతూ ఏపి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అదేశాల మేరకు ప్రజలు మనకు ఇచ్చిన అవకాశంను సద్వినియేగం చేసుకోవాలని తెలపటం జరిగిందని తెలిపారు.ప్రభుత్వ అధికారులు ప్రతి సోమవారం గ్రీవేన్‌సెల్‌పెట్టి పిర్యాదులు తీసుకుంటున్నారో అదే విధంగా శాసన సభ్యులు కూడా ప్రతి మండలంలో ఒకరోజు నెలలో ఒక్కొక్క మండలంలో ఒకరోజు తీసుకోని అటు అధికారులకు,ఇటు పార్టికి రెండు రకాలుగా మేము పంపించడం జరుగుతుందని వెల్లడిపరిచారు.ఇచ్చిన సమస్యల పిర్యాదులను తీసుకోని వీటిని అన్నింటిని అన్‌లైన్ చేయించి సమస్యల పరిస్కార దిశగా రిజిస్ట్రేషన్ చెయించి పరిస్కార దిశగా పనిచేయించడం జరుగుతుందని అన్నారు.ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేప్పట్టడం జరుగుతుందన్నారు.చాల వరకు ఇండ్లు లేవని, పెన్స్‌న్,

నీటి,ఆరోగ్య సమస్య తదితర సమస్యలు వస్తుంటాయని అన్నారు.ప్రజలకు ఖచ్చితంగా చెప్పున్నాము ఈప్రభుత్వం ఏర్పడి 100 రోజులు దాటిందని ఇళ్లు లేని ప్రతి పేదవాడికి ఇళ్లు ఇవ్వాలి అన్నది ప్రభుత్వ ప్రదాన ధ్యేయం,ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలం ఇవ్వడం తప్పకుండా రాబోయే కాలంలో ప్రజల సమస్యలు పరిస్కారం చేస్తామని వివరించారు.అదే విధంగా అబివృద్ది కాని సంక్షేమం కాని సరిచూసుకుంటూ ముందుకుపోవడం జరుగుతుందని వ్యాక్యనించారు.ఈక్రమంలోనే ఎన్.ఆర్. జి.ఎస్.ప్రోగ్రాం క్రింద దాదాపు 20 కోట్ల రూపాయలు శాంక్షన్ చేసుకోవడం జరిగిందని తెలిపారు.ప్రదానంగా డ్రైనేజిలు,రోడ్లు ఉండాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం తీసుకోవడం జరుగుతుందని చెప్పారు.అందులో బాగంగానే మన శ్రీశైలం మండలం సుండిపెంట గ్రామానికి దాదాపు 3 కోట్ల రూపాయాలు అంతర్గత రహదారులు సిమేంటు రోడ్లు నిర్మాణం చెయించాలని శాంక్షన్ ఇవ్వడం జరిగిందని అన్నారు.ఈ నెల 14 వ తేది నుండి 20 వ తేది వరకు రాష్ట్రమంతటా ఒకె సారి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇచ్చిన ఆదేశాల మేరకు పల్లేపండుగ వాతవరణంలో ప్రజలు ఇచ్చిన అవకాశంను సద్వినియేగం చేసుకుంటున్నామని చూపించుకునేందుకే ఈ కార్యక్రమంలో చెప్పట్టడం జరుగుతుందని పేర్కన్నారు.పల్లే పండుగ కార్యక్రమంలో భాగంగా అన్ని మండలాల్లో,అన్ని గ్రామాల్లో భూమి పూజ కార్యక్రమాలు అంతర్గత రహదారులకు శ్రీకారం చుట్టడం జరుగుతుందని చెప్పారు.పేన్స్‌న్‌ల పంపిణి విధానం కూడా ఆర్భాటైన వారందరికి పెంచి స క్రమంగా అమలు జరుపడం జరుగుతుందని అన్నారు.గత ప్రభుత్వం మాదిరి,గత పార్టి మాదిరి కాకుండా ప్రజలకు ఇచ్చిన ప్రతి పనిని నేరవేర్చాలనేదే ఈ రోజు మా ఎన్.డి.ఏ కూటమి ప్రభుత్వం సంకల్పం,అ విధంగానే అడుగులు వేయడం జరుగుతుందని అన్నారు.ఖచ్చితంగా ప్రజలందరికి ఈప్రభుత్వంలో మేలు జరుగుతుందని ఆశీస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం ఇన్‌చార్జ్ యుగంధర్‌రెడ్డి స్థానిక నాయకులు ఉమా,జంకె రామసుబ్బారెడ్డి,అడుసుమల్లి సుబ్బారావు, ఏ.ప్రవీణ్‌తేజ, గుండయ్య,రమణ,నాగేళ్ల రూపర్స్,సింగతల నరసింహారెడ్డి, మల్లేష్,నాగేళ్ల సురేష్,తదితరులు పాల్గోన్నారు.

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక 'విజయ'దశమి!

(మొదటి పేజీ తరువాయి) : ఆ నవరాత్రులు మరవని అనుభూతులను ఇప్పటికీ పంచుతున్నాయి. రాష్ట్రాలు వేరైనా పండుగలు, దైవం అన్నది ఒక్కటే అనే రీతిలో మన ప్రాచీన కాలం నుంచి పండుగలకు అంత విశిష్టత ఉంది. పలు రాష్ట్రాల్లోనూ వారి వారి సంస్కృతులకు అనుగుణంగా దసరా జరుపుకుంటున్నా మన తెలుగు వాకిళ్లలోని తీపి ఇంకా మిగులుతూనే ఉంటుంది..అయితే ప్రతి చోట రావణ దహనం చేస్తారు. పిల్లలు పెద్దలు, మహిళలు కొత్త బట్టలు ధరిస్తారు. జమ్మిచెట్టుకు పూజలు చేసి దర్శిస్తారు. జమ్మిని బంగారంగా భావిస్తూ అందరికీ పంచుతూ పెద్దల ఆశీస్సులు తీసుకుంటారు..

చెడుపై విజయం:
మానవులు, దేవతలను ముప్పుతిప్పలు పెడుతున్న మహిషాసురుడు అనే రాక్షసుడిని రూపుమాపడానికి దుర్గాదేవి అవతరించిందని ప్రతీతి. దుర్గాదేవికి త్రిమూర్తులతో పాటు సకల దేవతలు ఆయుధాలను అందించారు. తొమ్మిది రోజుల పాటు వివిధ రూపాలలో మహిషాసురుడితో యుద్ధం చేసింది..పదో రోజు మహిషాసురుడిని అంతమొ ందించింది. అందుకే దీనికి విజయదశమిగా పేరు వచ్చింది. యుద్ధం చేసిన తొమ్మిది రోజులను నవరాత్రులుగా వివిధ రూపాలలో అమ్మను కొలుస్తారు. పదోరోజున విజయోత్సవాన్ని జరుపుకుంటారు.. దీనినే విజయదశమి లేక దసరా అని పిలుస్తారు.

జమ్మి ప్రత్యేకత: ఈ దసరా రోజున ప్రతి ఒక్కరు జమ్మి ఆకును తీసుకుని పెద్దలకు ఇచ్చి వారికి నమస్కారించి వారి చేత ఆశీర్వాదం తీసుకుంటారు..ఇందుకు ప్రత్యేక ఇతిహాసం ఉంది..పాండవులు అజ్ఞాత వాసంలోకి వెళ్లేటప్పుడు వారి ఆయుధాలను జమ్మిచెట్టుపై పెట్టారని పురాణాలు చెప్తున్నాయి..అజ్ఞాతవాసాన్ని పూర్తి చేసుకుని విజయదశమి రోజున వారి ఆయుధాలను తిరిగి తీసుకుని పూజలు చేసి కౌరవులపై యుద్ధానికి వెళ్తారు..యుద్ధంలో పాండవులు విజయం సాధిస్తారు. ఈ విజయాన్ని చెడుపై మంచి సాధించిన విజయంగా భావిస్తారు..

సద్గుణమే ఆయుధం: మనలోని సద్గుణమే ఆయుధం.. ఆ సద్గుణానికి పదును పెట్టుకోవలసిన తరణమే దసరా..అమ్మవారికి చేసే పూజల్లో ఆయుధ పూజని కూడా చేయడం సంప్రదాయం. ఆయుధమనగానే ఎవరినో వధించడానికో లేక మనల్ని రక్షించుకోవడానికో సిద్ధంగా ఉంచుకున్న ఓ పరికరం అని మనసులో ఆలోచన వస్తుంది..కానీ అమ్మ ధరించిన ఆయుధాల ఉద్దేశ్యం వేరు. వాటి అంతరార్థం వేరు. అమ్మవారి చేతిలో కనిపించే ప్రతి ఆయుధానికీ మనం చేయల్సిన పూజే ఆయుధ పూజ..ఇంకా అమ్మవారి చేతిలోని ఆయుధాల గురించి చర్చించుకుంటే..

త్రిశూలం: శివుడు దుర్గామాతకు త్రిశూలాన్ని ప్రసాదిస్తాడు..దీన్ని ద్వారానే దుర్గామాత మహిషాసురుడిని సంహరిస్తుంది.. గ్రంథాల ప్రకారం సృష్టి సమతుల్యతపై ఆధారపడిన సత్వ, తమ, రాజస్ అనే మూడు లక్షణాలను సూచిస్తుంది..

ఖడ్గం: వినాయకుడు దుర్గామాతకు ఈ ఖడ్గాన్ని సమర్పిస్తాడు.. గ్రంథాల ప్రకారం ఈ ఖడ్గం అందులోని పదును మనిషిలోని చురుకుదనం, జ్ఞాపకశక్తి, జ్ఞాన ప్రకాశానికి సూచన..

సుదర్శన చక్రం: ఇది విష్ణువు దుర్గామాతకు సమర్పిస్తాడు.. ఇది సృష్టి కేతనమని, విశ్వం దాని చుట్టూ తిరుగుతుందని పురాణాలు చెపుతున్నాయి..

ఈటె: దీన్ని అగ్నిదేవుడు దుర్గామాతకు సమర్పిస్తాడు.. ఇది మండుతున్న శక్తి.. దీనిని శుభానికి చిహ్నంగా భావిస్తారు.. చెడు, మంచి వ్యక్తుల మధ్య బేధానికి ఇది ప్రతీక..

వజ్ర: ఇంద్రుడు తల్లికి వజ్రాయుధ శక్తిని బహుమతిగా సమర్పిస్తాడు.. వేదాల ప్రకారం ఇది ఆత్మ దృఢత్వానికి చిహ్నం, బలమైన
సంకల్పానికి ఇది అజరామమైన శక్తి..నిశ్చలత, నియమానికి నిదర్శనం..

విల్లు, బాణం: దుర్గామాతకు విల్లు, బాణం వాయిదేవుడు, సూర్యదేవుడు సమర్పిస్తారు.. విల్లు సంభావ్య శక్తిని, బాణం గతి శక్తిని సూచిస్తుంది..

గొడ్డలి: విశ్వకర్మ మహాముని దుర్గాదేవికి గొడ్డలిని ఇస్తాడు.. ఇది చెడుతో పోరాడటానికి చిహ్నంగా పరిగణిస్తారు.. ఎటువంటి పరిణామాలకు భయపడకూడదని ఇది సూచిస్తుంది..

విజయదశమి శుభ సమయం: దసరా రోజున పంచాంగం ప్రకారం విజయదశమి అక్టోబరు 12 శనివారం రోజున ఉదయం 10.59 నిమిషాలకు దశమి ఘడియలు ప్రారంభమవుతుంది.. అశ్వయుజ మాసంనందు శుక్లపక్షంలో దశమితో పాటు శ్రవణ నక్షత్రం కలసి వచ్చిన రోజునే విజయదశమి పండుగ జరుపుకోవాలని ప్రముఖ జ్యోతిష్యులు తెలుపుతున్నారు.. ఈ రెండు కలసి రావడం వల్ల ఈ తేదీనే పండుగ జరుపుకోవాలని సూచిస్తున్నారు.. ఇంటిలో ఆయుధ, వాహన పూజ చేసేవారు ఉదయం వేళ 11.16 నిమిషాల నుంచి 11.28 నిమిషాల మధ్య, అదే విధంగా సాయంత్రం 6.06 నిమిషాల నుండి 6.57 నిమిషాల మధ్య, రాత్రి సమయంలో 8.04 నిమిషాల నుండి 8.54నిమిషాల మధ్య చేయడం చాలా శ్రేయస్కరమని తెలుపుతున్నారు..అమ్మవారికి పెరుగన్నం నైవేద్యంగా నివేదించాలంటున్నారు.
ముఖ్యంగా పోలీసు స్టేషన్‌లు, రక్షణ కర్మాగారాలు, ఆయుధ పరిశ్రమల్లో పూజ చేసేవారు మధ్యాహ్నం 12.15 నిమిషాల నుంచి12.27 నిమిషాల మధ్య విశేషమని జ్యోతిష శిరోమణి తెలియజేస్తున్నారు..

దసరా రోజు ఆచరించాల్సినవి: దసరా రోజు శ్రీరాముడు, దుర్గామాత, లక్ష్మిదేవి, సరస్వతి, వినాయకుడు, హనుమంతుడిని పూజించాలి. అదే విధంగా ఆ భగవంతుడు నుంచి ప్రతి ఒక్కరికి మంచి జరగాలని కోరుకుందాము..ముఖ్యంగా సకల కోరికలు నెరవేర్చుకోవడానికి విజయ దశమి రోజు రామాయణం, శ్రీరామ రక్ష స్తోత్రం, సుందరకాండలాంటివి పఠించడం శ్రేయస్కరం..

నియోజకవర్గ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

- మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి

బనగానపల్లెరూరల్, అక్టోబర్11, ప్రభాతవార్త: దసరా పండుగను పురస్కరించుకుని నియోజకవర్గ ప్రజలందరికి బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ గత తొమ్మిది రోజులుగా నియోజకవర్గం పరిధిలోని పలు ప్రముఖ ఆలయాలతోపాటు స్థానిక అమ్మవారిశాలలో అమ్మవారి ఉత్సవమూర్తిని రోజుకోక అలంకరణ చొప్పున తొమ్మిది రోజులు వివిధ అలంకరణల్లో అమ్మవారిని అందంగా అలంకరించి విశేష పూజలు చేయడం జరిగిందన్నారు. తొమ్మిది రోజులు పూర్తయిన తరువాత పదవ రోజు విజయదశమి పండుగను జరుపుకోవడం జరుగుతుందన్నారు. కావునా అమ్మవారి కృపకటాక్షాలు నియోజకవర్గం పై ఎల్లవేళలా ఉండాలని రైతన్నలు పండించిన పంటలు దిగుబడి సమృద్ధిగా రావాలని నియోజకవర్గ ప్రజలందరికి ఆయురారోగ్యాలు, ఐష్వైశ్వర్యాలు కలగాలని బీసీ రాజారెడ్డి కోరుకున్నారు.

విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేయాలి

పత్తికొండ,అక్టోబరు 11,ప్రభాతవార్త
పట్టణంలోని కర్నూలు రోడ్డులోని రాజీవ్‌నగర్‌లో విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేయాలని పత్తికొండ మేజర్ గ్రామ పంచాయతీ 1వ వార్డు(సిపిఐ)సభ్యులు సురేంద్ర కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆ కాలనీవాసులతో కలిసి విలేకర్లతో మాట్లాడుతూ రాజీవ్‌నగర్‌లో విద్యుత్ స్థంబాలు లేక చాలా అవస్థలు పడుతున్నారన్నారు. విద్యుత్ స్థంబాలు లేకపోవడంతో కొంత కాలనీ అంధకారంలో ఉందని రాత్రి సమయంలో విష సర్పాలు తిరుగుతున్నాయని కావున విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ అధికారులకు వినతిపత్రాలు అందించినా స్పందించలేదని ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి తక్షణమే కాలనీలో విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేయాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మోహన్,కాలనీవాసులు పాల్గొన్నారు.

వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభం

చాగలమర్రి,అక్టోబర్ 11,ప్రభాతవార్త: స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జరుగుతున్న మెమోరియల్ వాలీబాల్ టోర్నమెంట్ పోటీలను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ ఉపాధ్యాక్షుడు ఎం.ఎస్.అస్సర్‌బాష, ప్రధానోపాధ్యాయులు కోటయ్య, విద్యా కమిటీ చైర్మన్ గెల్సా గౌస్‌లు శుక్రవారం ప్రారంభించారు. ఈ సంధర్భంగా నిర్వాహకులు భార్గవ్,షరీప్ మాట్లాడుతు ఈ వాలీబాల్ టోర్నమెంట్ పోటీలకు రాయలసీమ జిల్లాల నుండి 20 జట్లు పాల్గొంటున్నాయని తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.10 వేలు, రెండవ బహుమతి రూ.7 వేలు, మూడవ బహుమతి రూ.5 వేలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పీడి దాదాపీర్,అలంసాగారి మౌలాలి, అనీఫ్, ఆకుల ఇర్షాద్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న ఆత్మకూరు డిఎస్పి

శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబర్11,ప్రభాతవార్త
శ్రీశైల మల్లన్నను శుక్రవారంనాడు ఆత్మకూరు డిఎస్పి ఆర్.రామాంజినాయక్ సతిసమేతంగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారు.శ్రీశైలంలో దసర మహోత్సావాలు వైభవంగా జరుగుతున్న క్రమంలో వీరికి ఆలయ ఆధికారులు సాదర స్వాగతం పలికారు.అనంతరం డిఎస్పి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.అనంతరం అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో అర్చకస్వాములు,వేదపండింతులు వేదమంత్రోచ్చరణలు వల్లించి తీర్థప్రసాదాలను అందజేసారు.తదుపరి శ్రీస్వామివార్ల శేషవస్త్రములతో సత్కరించి లడ్డు ప్రసాదాలను అదికారులు అందజేసారు.

దుర్గాదేవి అలంకరణలో కొలువైన అమ్మవారు

- ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ

ఆళ్లగడ్డ, అక్టోబర్ 11, ప్రభాతవార్తః ఆళ్లగడ్డ పట్టణంలోని అమ్మవారిశాలలో దసరా శరన్నవరాత్రుల సందర్భంగా శుక్రవారం 8వరోజు దుర్గాదేవి అలంకరణలో అమ్మవారు కొలువయ్యారు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ అమ్మవారికి ప్రత్యే క పూజలు నిర్వహించారు. అంతకుముందు ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియకు ఆళ్లగడ్డ ఆర్యవైశ్య సంఘం నాయకులు, సభ్యులు స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆళ్లగడ్డ ప్రజలందరు సుఖ సంతోషాలతో వర్థిల్లాలని అమ్మవారి దయ ప్రజలందరి ప్రేమాభిమానాలు మాపై ఎల్లప్పుడు ఉండాలని కోరుకున్నానన్నారు. అనంతరం అర్చకులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆమెను ఘనంగా సన్మానించారు. అమ్మవారిని భక్తులు దర్శించుకొని తీర్థప్రసాదాలు అందుకున్నారు.

దేవరగట్టులో పారిశుద్ధ్య పనులు

హోళగుంద, అక్టోబర్11, ప్రభాతవార్త: మండల పరిధిలోని దేవరగట్టు బన్ని ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని దేవరగట్టు ఆలయ ప్రాంగణంలో హోళగుంద మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పారిశుద్ధ్య పనులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. దాదాపు 30 మంది కార్మికులతో క్లినింగ్, బ్లీచింగ్ పౌడర్ చల్లించడం, లైట్లు, పార్కింగ్ ప్రదేశాల ఏర్పాటు తదితర పనులు చేపడుతున్నట్లు తెలిపారు. దేవరగట్టు మాలమల్లేశ్వరస్వామి ఆశీర్వదం అందరి పై ఉండాలని ఆయన ఆకాక్షించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండి రైతులకు గిట్టుబాటు ధర రావాలని ఆ దేవుడిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.

కోలుకోలేక మృతిచెందిన విద్యుత్ ఫీల్డ్ అసిస్టెంట్ అబ్దుల్లా...

- లైన్ ఇన్‌స్పెక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

మిడుతూరు, అక్టోబర్11, ప్రభాతవార్త: మండలంలోని చింతలపల్లి గ్రామంలో గత నెల 21వ తేదీన ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులు చేస్తూ విద్యుత్ షాక్ గురైన విద్యుత్ ఫీల్డ్ అసిస్టెంట్ అబ్దుల్లా చికిత్స పొందుతూ కోలుకోలేక శుక్రవారం మృతిచెందాడు. ఎలోసీ తీసుకుని ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మత్తులు చేస్తుండగా అబ్దుల్లాకు విద్యుత్ షాక్‌కు గురై కింద పడిపోవడంతో స్థానికులు వెంటనే చికిత్స నిమిత్తం మిడుతూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ అబ్దుల్లాకు ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించారు. అయితే అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక ఫీల్డ్ అసిస్టెంట్ మృతి చెందినట్లు తెలిసింది. అబ్దుల్లా ప్రమాదానికి గురి కావడానికి కారణణ లైన్ ఇన్‌స్పెక్టర్ అని, అతనిపై చర్యలు తీసుకోవాలని మృతుని తల్లి రజియాబి ఫిర్యాదులో పేర్కొంది. కూలీ పని చేసి జీవనం సాగించే తమ కుటుంబానికి అబ్దుల్లా మృతి తీరనిలోటని, ప్రభుత్వం స్పందించి తమ కుటుంబానికి న్యాయం చేయాలని కుటుంబీలకులు కోరుతున్నారు. ఇది ఇలా ఉండగా ట్రాన్స్ ఫార్మర్ మరమ్మతులు చేయడానికి ఎలోసీ తీసుకున్న విద్యుత్ సరఫరా ఎలా జరిగిందనే దానిపై సమాధానం దొరకాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఎలోసీ తీసుకున్నాక విదుయత్ సిబ్బంది స్వేచ్ఛగా మరమ్మతులు చేస్తుంటారు. అలాంటిది ఎలోసీ తీసుకున్న విద్యు్ సరఫరా కావడంపై ఎన్నో ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ సంఘటనకు లోపం ఎక్కడ జరిగింది. ఎవరు నిర్లక్ష్యం వల్ల ఇలా జరిగింది, దీనికి బాధ్యులు ఎవరు, వీటన్నింటిపై విచారణ చేసి భవిష్యత్‌లో మరో విద్యుత్ సిబ్బంది ప్రాణం బలిగాకుండా సంబంధిత అధికారులు చర్యలు, జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

కోడుమూరు ఎక్సైజ్ పరిధిలోని 14 మద్యం దుఖాణాలకు 507 ధరఖాస్తులు

కోడుమూరు,అక్టోబర్ 11, ప్రభాతవార్త ఃి రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 16వ తేది నుంచి ప్రైవేట్ మద్యం దుఖాణాల ప్రక్రియను ప్రారంభిస్తోందన్న విషయం తెలిసిందే. గతంలో ఉన్న మద్యం పాలసీని రద్దు చేసి నూతన ప్రైవేట్ మద్యం విక్రయాల వల్ల మద్యం ప్రియులకు నాణ్యమైన మద్యం అందించాలనే లక్ష్యంతో టెండర్లను ఆహ్వానించిన విషయం విదితమే. ఈ ప్రక్రియను కొనసాగించేందుకు ఈ నెల 1వ తేది ఉంచి మద్యం దుఖాణాలకు ధరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తూ మద్యం దుఖాణాలకు ప్రభుత్వం గెజిట్ నెంబర్లను విడుదల చేసిన విషయం తెలిసిందే. మద్యం దుఖాణాలకు ధరఖాస్తు చేసుకునే వారు 2లక్షల రూపాయలను డిడీ రూపంలో ఆన్‌లైన్ కాని లేదా ఆఫ్‌లైన్‌తో ధరఖాస్తులను నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఈ మేరకు ప్రారంభమైన ధరఖాస్తు నమోదుకై మద్యం వ్యాపారులు మొదటి నుంచి మందకొడిగా ధరఖాస్తులను నమోదు చేసుకూంటూ వచ్చారు. దీంతో ప్రభుత్వం ధరఖాస్తుదారులకు పూర్తి భరోసాను కల్పిస్తూ ఎలాంటి ఒత్తిడిలకు బయపడకుండా స్వేచ్ఛగా నమోదు చేసుకోవాలని సూచించడంతో ధరఖాస్తుదారులు నమోదు కార్యక్రమం కొంత మేరకు ఊపందుకుందని చెప్పవచ్చు. ప్రభుత్వం ఇచ్చిన వ్యవధి రెండు రోజుల వ్యవధి ఈ నెల 11వ తేది సాయంత్రంతో ముగిసింది. కోడుమూరు ఎక్సైజ్ పరిధిలోని 14 దుఖాణాలకు 507 ధరఖాస్తులను నమోదు చేసుకున్నట్లు కోడుమూరు ఎక్సైజ్ సి.ఐ మంజుల తెలిపారు. ధరఖాస్తు చేసుకున్న మద్యం వ్యాపారులకు ఈ నెల 14 వ తేదిన కర్నూలు జిల్లా పరిషత్ కార్యాలయంలో మద్యం టెండర్లపై లాటరీ పద్ధతిలో దుఖాణాల ఎంపిక కార్యక్రమాన్ని చేపట్టుతున్నట్లు తెలిజేశారు. లాటరీ పద్ధతిలో మద్యం దుఖాణాలను పొందిన వారు ఈ నెల 16 వ తేది నుంచి మద్యం అమ్మకాలను జరుపుకునేలా అవకాశాలు కల్పిస్తున్నారు. గత ప్రభుత్వ నిర్వాహకంతో మద్యం ప్రియులకు నాణ్యమైన మందు దొరకక పోవడంతో ఇబ్బందులు పడిన విషయం తెలిసిందే. ఆ ఇబ్బందుల నుంచి కూటమి ప్రభుత్వం విముక్తి కల్పించి మద్యం ప్రియులకు నాణ్యమైన మద్యం అందించేందుకు కల్పించిన ఈ అవకాశం కోసం ప్రియులు ఎదురు చూస్తున్నారు.

మహిషాసురమర్దిని అలంకారంలో అమ్మవారు

మిడుతూరు, అక్టోబర్11, ప్రభాతవార్త:
మండలకేంద్రమైన మిడుతూరులోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి, చౌడేశ్వరి దేవాలయాల్లో దసరా శరన్నవ రాత్రుల ఉత్సవాల్లో భాగంగా చవరిరోజు మహిషాసుర మర్దిని అలంకారంలో భక్తులకు దర్శనమిస్తూ అనుగ్రహించారు. తొమ్మిది రోజులుగా దేవాలయాల్లో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు అమ్మవారు ఆశీర్వాదం పొందారు. శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ప్రతిరోజు భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అదేవిధంగా శరన్నవరాత్రులు చివరి రోజు కావడంతో మిడుతూరుకు వచ్చిన రాజమండ్రి శ్రీ పూజ్యం జగన్నాథశర్మ స్వామిని మండల టీడీపీ కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి, దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ భూమా కృష్ణమోహన్‌లు ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా స్వామిజీ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం దేవాలయంలో అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు చేసి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా స్వామిజీని కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. భూమా కృష్ణమోహన్, దొంతు కృష్ణ మూర్తి, సత్యమయ్య, కటకం వెంకటేశ్వర్లు, రమణయ్య, దొంతు పరమయ్య, కాశయ్య, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వీరభద్రస్వామి దేవాలయంలో చండీహోమం..

నందికొట్కూరుటౌన్, అక్టోబర్ 11, ప్రభాతవార్త :
పట్టణంలోని కోటా వీధిలో వెలసిన శ్రీ వీరభద్రస్వామి దేవాలయంలో శుక్రవారం వీరశైవ సంఘం ప్రెసిడెంట్ సాపూరు శంకరప్ప అధ్వర్యంలో పురోహితులు చండీ హోమం నిర్వహించారు. శరన్నవరాత్రుల సందర్భంగా దేవాలయ అవరణలో ఏర్పాటు చేసిన అమ్మవారు ఒక్కో రోజు ఒక్కో అలంకరణతో భక్తులకు దర్శనమిస్తున్నారు. ఇందులో భాగంగా 8వ రోజు వీరశైవ మహిళా సభ్యులు భారీ ఎత్తున హాజరై చండీ హోమంలో పాల్గొన్నారు. సుమారు 700 శ్లోకాలతో ఈ హోమం నిర్విరామంగా కొనసాగింది. వీరశైవ మహిళా సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌లో ఆయుధ పూజ

బనగానపల్లె, అక్టోబర్11, ప్రభాతవార్త: దసరా శరన్నవరాత్రులను పురస్కరించుకుని శుక్రవారం మండలంలోని నందివర్గం పోలీస్‌స్టేషన్‌లో బనగానపల్లె రూరల్ సీఐ మంజునాథరెడ్డి ఆధ్వర్యంలో ఆయుధ పూజ కార్యక్రమం నిర్వహించారు. పురోహితులు స్టేషన్‌లోని రికార్డులను, దేవతామూర్తుల పటాల ముందు ఆయుధ పూజను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆయుధ పూజలో భాగంగా దేవతామూర్తులైన సరస్వతి, లక్ష్మిపార్వతి, దుర్గామాత దేవిలకు విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మంజునాథరెడ్డి, ఎస్ఐ బి.టి.వెంకటసుబ్బయ్యలు మాట్లాడుతూ పట్టణ ప్రజలందరికి విజయదశమి శుభాకాంక్షలు తెలుపుతూ దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరు, పోలీసులు సంతోషంగా ఉండాలని, ప్రతి నిత్య ం విధులు నిర్వహించే సేవలో విజయాలు చేకూరాలని, ఆయురారోగ్యాలతో ప్రజలతో మమేకమై పోలీస్‌శాఖ ప్రతిష్ఠ పెంపొందేలా పోలీసులు విధులు నిర్వహించాలని సీఐ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నందివర్గం పోలీస్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ విజయలక్ష్మిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరిదేవి

బనగానపల్లె, అక్టోబర్11, ప్రభాతవార్త: బనగానపల్లె పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరిదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు ఉదయం అమ్మవారిని ప్రాత:కాలం నందే మేల్కొపి ప్రాత:కాల అర్చన, అభిషేకాది విశేష పూజలు నిర్వహించామన్నారు. అనంతరం అమ్మవారిని శ్రీ విజయలక్ష్మిదేవి అలంకారంలో అందంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అలాగే అమ్మవారికి వేదపారాణయం, కుంకుమార్చన, లలిత పారాయణం, మహామంగళహారతి తదితర కార ్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, శ్రీ వాసవి మహిళా మండలి సభ్యులు, వాసవి క్లబ్, వనిత క్లబ్ సభ్యులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మహిషాసుర మర్దిని అలంకరణలో వాసవీ కన్యకా పరమేశ్వరి

- మహిషాసుర మర్దిని అమ్మవారిని పూజిస్తే ఆపదలు, భయాలు తొలగుతాయి
- ఆలయ అర్చకులు వసంతలక్ష్మి

గడివేముల, అక్టోబర్11, ప్రభాతవార్త: దసరా శరన్నవ రాత్రుల్లో భాగంగా తొమ్మిదో రోజు ఆశ్వయుజ శుద్ధ నవమిశుక్రవారంనాడు గడివేములలోని అమ్మవారి శాలలో శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు మహిషాసుర మర్దిని అలంకరణలో దర్శనమిచారు. ఆలయ అర్చకులు వసంతలక్ష్మి మహిషాసుర మర్దిని పుష్పార్చన శ్రీ వాసవీదేవి మూల మంత్ర హోమం నిర్వహించారు. అనంతరం మహామంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ గావించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వసంతలక్ష్మి మాట్లాడుతూ మహిషాసుర మర్దిని అమ్మవారి అలంకారం మహిమాన్వితమైన రూపం అని, అమ్మవారు ఉగ్రరూపంతో, చేతిలో త్రిశూలంతో సింహ వాహినియై దుష్ట శిక్షణ గావిస్తూ ఉంటుందన్నారు. మహిషుడిని సంహరించిన అమ్మ ఆపదల్లో ఉన్న మనకు అండగా ఉంటుందని, దుష్టశిక్షణ, శిష్ట రక్షణ చేసి లోకం సుఖ శాంతులతో విలసిల్లే విధంగా కాపాడుతుందన్నారు. ఈరోజున అమ్మను పూజించడం వల్ల మన ఆపదలు, భయాలు అన్నీ తొలగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బొంతల మధుసూదన్‌గుప్త, ఉపాధ్యక్షులు ఆర్.సతీష్‌కుమార్, ఎన్.మల్లికార్జున, కార్యదర్శి సి.వి.రమణయ్య, ఉప కార్యదర్శి సురేష్‌కుమార్, సలహాదారులు బుజ్జయ్య, ఈపూరి పద్మనాభయ్య, శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులు, ఆర్యవైశ్య సోదర సోదరీమణులు, యువతి, యువకులు, పిల్లలు పాల్గొన్నారు.

సిద్ధిధాత్రి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ చౌడేశ్వరిదేవి

బనగానపల్లెరూరల్, అక్టోబర్11, ప్రభాతవార్త: బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయం నందు దేవిశరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ మేరకు దేవిశరన్నవరాత్రి ఉత్సవాల్లో తొమ్మిదవ రోజైన శుక్రవారం అమ్మవారిని ప్రాత:కాలం నందు మేల్కొపుచేసి అభిషేకం, నిత్యార్చన వంటి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే యాగశాల నందు ఆలయ వేదపండితులు పవన్ కుమార్ శర్మ, ఆలయ అర్చకులు ప్రదీప్ కుమార్‌శర్మ, రామకృష్ణ శర్మల ఆధ్వర్యంలో ఆవాహిత దేవత పూజలు, చండీపారాయణం మరియు విశేష పూజలు నిర్వహించారు. ఈ మేరకు దేవిశరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి ఉత్సవమూర్తిని సిద్ధిధాత్రి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారిణి మరియు ఆలయ అసిస్టెంట్ కమిషన్ జి.కామేశ్వరమ్మ, నందవరం శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయ మాజీ చైర్మన్ పి.వి.కుమార్‌రెడ్డి, ఆలయ వేదపండితులు, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

అమ్మవారిశాలలో సుహాసిని పూజ

- సుహాసిని పూజ చేస్తే సకల సంపదలు సిద్ధిస్తాయి
- ఆలయ అర్చకులు వసంతలక్ష్మి

గడివేముల, అక్టోబర్11, ప్రభాతవార్త: గడివేములలోని అమ్మవారిశాలలో ఆర్యవైశ్య సోదర సోదరీమణుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు వసంతలక్ష్మి చేతులమీదుగా శుక్రవారంనాడు సుహాసిని పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నపిల్లలను వరుసగా కూర్చోబెట్టి భక్తిశ్రద్ధలతో తాంబూలం నూతన వస్త్రాలు సమర్పించి దేవతలాగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వసంతలక్ష్మి మాట్లాడుతూ దస

ఖాకీ వనంలో ఖర్కోటకున్ని మించిన ఎస్ఐ..?

: ఆ ఎస్ఐ దగ్గర పనిచేయలేమంటూ పారిపోతున్న కానిస్టేబుల్లు
: నా స్టేషన్ నా ఇష్టం... నేను చెప్పిందే లా అండ్ ఆర్డర్
: ఆ ఎస్ఐ ఉంటే స్టేషన్కు రామంటున్న ఫిర్యాదు దారులు
: డివిజన్ స్థాయి అధికారులంటే డోంట్ కేర్
: గతంలో ఓ హత్య కేసులో రిమాండ్కు వెళ్లిన ఘనుడు

ఆత్మకూరు,అక్టోబర్11,ప్రభాతవార్త: ప్రాచీన కాలంలో, వేదకాలంలో దేవతలను ఇబ్బందులు పాలు చేసి హింసించే రాక్షాసులను ఖర్కోటకులుగా పిలిచేవారు. మానవ నాగరికత ప్రారంభం నుంచి ఈరోజు వరకు ఆ ఖర్కోటకులకు శాడిస్టులుగా కొత్తపేరు పెట్టి పిలుచుకుంటున్నారు. అయితే రాబోయో ఏ కాలంలో నైనా ఆ ఖాకీ అధికారి విపరీత దోరణిని మించి మరో అధికారి రాబోడని.. రాజుల కాలంలో హింసించే పులకేసి రాజుల నుంచి ఈ కళి యుగంలో ఈ పోలీసు అధికారి హింసలకు బెదిరి ఆ పోలీసు స్టేషన్లో పనిచేసే క్రింది స్థాయి ఉద్యోగులే పారిపోయో పరిస్థితి వచ్చింది. సామాన్య ప్రజలకు న్యాయం జరగాలంటే స్థానికంగా ఉండే పోలీసు స్టేషన్లకు వెళ్లి ఎస్ఐకి మొర పెట్టుకుంటున్నారి. కానీ ఆ పోలీసు అధికారి దగ్గరకు వెళ్లడం కంటే వీదులో పంచాయతీలు తెంచే దళారి దగ్గరకు వెళ్లితే కొంతనైనా న్యాయం జరుగుతుందనే నమ్మకంతో బాధితులు ఉన్నారు. పోలీసు స్టేషన్పైనే నమ్మకం పోగొట్టిన సదరు ఎస్ఐ సార్ ను సాగనంపాలని.. ఆ మండలం మొత్తం కోరుకుంటుంది. ఇంతకు ఆ ఖర్కోటక ఎస్ఐగా కీర్తి కీరిటాలు పొందిన ఆయన పనిచేస్తున్న పోలీసు స్టేషన్ ఆత్మకూరు పోలీసు సబ్ డివిజన్ ఇలాఖ కేంద్రానికి కూతవేటు దూరంలో ఉంది.

జిల్లా బిజెపి నాయకుడికే చుక్కలు చూపించాడు.. నంద్యాల జిల్లా బిజెపిలో క్రీయాశీలకంగా వ్యవహరిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా మంచి గుర్తింపు తెచ్చుకున్న యువ నాయకుడు, పేద బడుగు, బలహీన సామాజిక వర్గాలకు అన్యాయం జరిగితే అండగా నిలబడి సామాజిక అభిరుచి ఉన్న నాయకుడిగా ఎదుగుతూ ఓ సమస్యపై ఆ మండల పోలీసు స్టేషన్కు వచ్చాడు. ఆ ఖర్కోటక ఎస్ఐకి విషయాన్ని పూర్తిగా చెప్పకముందే వాగ్వాదానికి దిగి ఆ నాయకుడిని గెటౌట్ అన్నడంతో అక్కడి నుంచి ఆ బిజెపి నేత జిల్లా ఎస్పీ, ఆత్మకూరు డిఎస్పీకి ఫిర్యాదు చేసిన విషయం బహిరంగ రహస్యం.

ఈయన పనిచేస్తున్న స్టేషన్కు ఎదురుగా ఉన్న ఎస్సీ కాలనీ నుంచి ఓ కుటుంబలో అన్నతమ్ముల పంచాయతీ స్టేషన్కు చేరింది. న్యాయం చేయాల్సిన ఈ ఎస్ఐ అన్నతమ్ములు ఓ వ్యక్తిని చితకబాదారు. దీని ప్రశ్నించిన కుటుంబ సభ్యులను కూడా బొక్కలోవేసి మక్కాలు ఇరగగొడతానని దుర్బాషలాడడం, పలు విషయాలో స్టేషన్కు వచ్చే న్యాయ వాదులను అవమాన పరిచిన సంఘటనలపై సదరు న్యాయవాదులు చట్టపరంగా చర్యలు తీసుకునేందుకు సిద్దంగా ఉన్నారు.

ఈ స్టేషన్ పరిధిలోని ఓ ప్రముఖ హోటల్ యజమానిని స్టేషన్కు పిలిపించి రోడ్డుపై ట్రాఫిక్ జామ్ అవుతుందని ఎలాంటి ముందస్తు నోటీష్లు లేకుండా సదరు యజమానిని కూడా లాఠీతో చితకబాధడంతో బాధితుడు రాష్ట్ర హోం మంత్రి, డిజిపి, నంద్యాల జిల్లా ఎస్పీ, ఆత్మకూరు డిఎస్పీకి పిర్యాదు చేసిన స్వయంగా ముఖ్యమంత్రే నన్ను ఏమి చేసుకోలేడని ఆ హోటల్ యజమానిన్ని రోడ్డుపైనే బండ బూతులు తిట్టడాన్ని చూసిన ప్రజలు అవకైయ్యారు.

ఈ స్టేషన్ పరిధిలో గిరిజన కుటుంబానికి చెందిన ఓ సమస్యపై విచారించకుండా ఏకపక్షంగా 498 కేసులో స్టేషన్కు పిలిపించి కుటుంబ సభ్యుల మద్య చితకబాదడంతో ఆ కుటుంబ సభ్యులు అవమానాన్ని బరాయించలేక పురుగుల మందు త్రాగేందుకు సిద్దపడ్డారంటే ఈ ఎస్ఐ ప్రవర్తన ఎంత కరువుగా ఉందో ఇక్కడే తెలసిపోతుంది. మరో నాయకుడు ప్రజలందరికి అందుబాటులో ఉంటూ ఘర్షణలు లేకుండా రాజీ కుదుర్చి అందరికి ఆమోదయోగ్యంగా న్యాయం చేస్తున్న ఓ ప్రముఖ పెద్దమనిషి స్టేషన్కు వస్తే ఇంకెవ్వుడు నా స్టేషన్కు రావద్దు, నా స్టేషన్ నా ఇష్టం ఇక్కడ నేను చెప్పేదే తీర్పూ ఇంకొసారి వస్తే నీపై కేసు కడతానని వార్నింగ్ ఇచ్చాడు.

సర్వీసు అంతా నేర చరిత్రే...?

హింసించే పులకేసి రాజు పాలన కాలంలో ఈ ఖాకీ ఎస్ఐ ఉండి ఉంటే ఆ రాజ్యంలో ప్రజలను ఇంకెంత హింసించి శిక్షించేవాడో అని ఆత్మకూరు పోలీసు సబ్ డివిజన్ పరిధిలోని సిఐలు, ఎస్ఐలు మొదలుకొని హోంగార్డుల వరకు నిత్యం చర్చించుకుంటున్నారు. ఈ ఎస్ఐ మొట్టమొదట కానిస్టేబుల్గా ఉద్యోగంలో చేరగానే ఓ కుటుంబ ఘర్షణలో ఓ వ్యక్తిని కత్తితో పొడచి చంపిన సంఘటనలో రిమాండ్కు కూడా వెళ్లిన్నట్లు తెలుస్తుంది. శిరివెళ్ల మండల పోలీసు స్టేషన్లో పనిచేసే కాలంలో ఓ ఉద్యోగస్తున్ని సమస్యపై అతిగా స్పందించి స్టేషన్లోనే బడితే పూజ చేశారు. కర్నూలు విభజనకు ముందు కోడుమూరు స్టేషన్

పరిధిలో సమస్యలపై ఫిర్యాదులు చేసేందుకు వచ్చిన బాధితులను ప్రజలను భయందళనకు గురి చేసి నేనే రాజు, నేనే మంత్రి అనేరకంగా రాచరీక ఉద్యోగాన్ని వెలగబెట్టాడు. తాజాగా ఐదు సంవత్సరాల ఓ చిన్నారిపై 14 సంవత్సరాల ఓ బాలుడు అత్యచారానికి పాల్పడిన సంఘటనలో నిర్లక్ష్యంగా వ్యవహరించి జరిగిన ఘోరాన్ని బయటకు రాకుండా తొక్కిపెట్టాడని ఆరోపణలు రావడంతో ఏకంగా ఓ డిఎస్పీ స్థాయి అధికారే రంగంలోకి దిగి బాధితులను స్వయంగా విచారించి పోక్సో కేసు నమోదు రాత్రికి రాత్రి అత్యాచారానికి పాల్పడ్డా బాలుడుని న్యాయం స్థానం ముందు హజరుపరిచి రిమాండ్కు తరలించారు. ఆ పోలీసు స్టేషన్ పరిధిలో పనిచేసే సిబ్బంది మొత్తం విజయ దశమి తరువాత ఒకొక్కరుగా సెలవులో వెళ్లేందుకు సిద్దపడుతున్నారని సమాచారం. ఈ ఎస్ఐ ఉంటే నిజాయితిగా ఉద్యోగాలు చేయలేమని స్టేషన్కు వచ్చే బాధితులను ఆయనలాగ చితకబాది, విచారణ లేకుండా తప్పుడు సేట్మెంట్లు రాయలేమని ఈ స్టేషన్ నుంచి బదిలీ చేసి సదరు ఎస్ఐ హింసల నుంచి తమను విముక్తులను చేయాలని జిల్లా ఎస్పీ, హోంమంత్రి, డిజిపికి మొర పెట్టుకున్నారు.

15న దస్తగిరయ్య తాత ఉరుసు

దేవనకొండ,అక్టోబరు 11,ప్రభాతవార్త

మండల పరిధిలోని కుంకనూరు గ్రామంలో వెలసిన దస్తగిరయ్య తాత 7వ ఉరుసు మహోత్సవాలు జరుగుతున్నట్లు దస్తగిరయ్య తాత సభ్యులు,గ్రామపెద్దలు,గ్రామస్తులు తెలిపారు. 14న గంధం,15న ఉరుసు,16న జియారత్ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఎన్నో మహిమలు గల దస్తగిరయ్య తాత ఉరుసు ఉత్సవాలకు భక్తాదులు హాజరై స్వామి వారి మన్ననలు పొందాలని కోరారు.

పోలీస్స్టేషన్లో ఘనంగా ఆయుధ పూజ..

పత్తికొండ,అక్టోబరు 11,ప్రభాతవార్త

ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ట్రైనింగ్ డిఎస్పీ ఉషశ్రీ,అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ జయన్నలు ఆకాంక్షించారు. శుక్రవారం స్థానిక పత్తికొండ అర్బన్ పోలీస్స్టేషన్లో పోలీస్ శాఖ ఆద్వర్యంలో ట్రైనీ డిఎస్పీ ఉషశ్రీ ఆయుధ పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శక్తికి ప్రతీకగా నిలిచే దుర్గామాత సమక్షంలో ప్రతి ఆయుధానికి ఎంతో శక్తి కలిగి ఉంటుందన్నారు. విజయం చేకూర్చే విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని డివిజన్ కేంద్రంలో ఎలాంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండ ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని,పోలీసుల గౌరవం,కీర్తిప్రతిష్టలు పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్లు గోపాల్,వెంకటేశ్వర్లు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

14నుండి పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు

దేవనకొండ,అక్టోబరు 11,ప్రభాతవార్త

ఈ నెల 14వ తేదీ నుండి మండలంలో పల్లెపండుగ పంచాయతీ వారోత్సవాలు జరుగుతున్నట్లు ఈఓపిఆర్ అండ్ ఆర్డి సూర్యనారాయణ తెలిపారు. 14న దేవనకొండ,కుంకనూరు, పొట్లపాడు, వెలమకూరు,15న బేతపల్లి,బండపల్లి,చెల్లెలచెలిమిల,బంటుపల్లి,16న తెర్నేకల్,ఐరనబండ,ప్యాలకుర్తి, 17న అలారుదిన్నె,కొత్తపేట,కరిడికొండ,కరివేముల,18న మాచాపురం,పి కోటకొండ,కప్పట్రాళ్ల, నెల్లిబండ,19న గుడిమిరాళ్ల,గుండ్లకొండ,నల్లచెలిమిల,నేలతలమర్రి, 20న జిల్లేడుబుడకల,పల్లెదొడ్డి,కె వెంకటాపురం,గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.

ధనలక్ష్మి,గాయత్రిదేవి అలంకారంలో అమ్మవారు

చాగలమర్రి,అక్టోబర్ 11,ప్రభాతవార్త: దసరా ఉత్సవ నవరాత్రుల్లో భాగంగా చాగలమర్రిలో ధనలక్ష్మిగా మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో గాయత్రిదేవిగా ప్రత్యేక అలంకరణలో శుక్రవారం భక్తులకు దర్శనం ఇచ్చారు.ప్రత్యేక రూపాల్లో దర్శనం ఇచ్చిన అమ్మవారికి రుద్రాభిషేకం,నవగ్రహ జపములు, స్వస్థివాచకం, దేవి నవగ్రహా భాగవత పారాయణం తన్మయ సూక్తం దీక్ష హోమం సుదర్శన మూలమంత్ర హోమం మంగళ తీర్థప్రసాదం పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వంకదార లక్ష్మణబాబు ఆధ్వర్యంలో జరిగాయి. అలాగే మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో అమ్మవారికి ఆలయ కమిటీ అధ్యక్షుడు ముడియం నరసింహులు, కిరణ్ కుమారి మాధవ, నరసింహ్మయ్య, అంబిక శ్రీధర్, సుకన్య బింగుమల్ల రామశేషయ్య,రాజేశ్వరి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ధర్మపత్ని విజయలక్ష్మిలు ఉభయ దాతలుగా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ కోశాధికారి ముడియం మాధవ, ఆర్యవైశ్య కమిటీ సభ్యులు నవతా ప్రసాద్,మల్లికార్జున,బాబు, ఉపాధ్యాక్షుడు ముడియం రామక్రిష్ణ, కార్యదర్శి ముడియం గోపాలక్షి, సంయుక్త కార్యదర్శి ముడియం వెంకటరమేష్, ఉపాధ్యాక్షుడు మంచి కంటి సురేష్బాబు, ఆర్యవైశ్య మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లి పోలీస్స్టేషన్లో ఆయుధపూజ

కొత్తపల్లి, అక్టోబర్ 11, ప్రభాతవార్తః దుర్గాష్టమి, విజయదశమి సందర్భంగా కొత్తపల్లి పోలీస్స్టేషన్ నందు శుక్రవారం ఎస్ఐ కేశవ పోలీస్ సిబ్బందితో కలిసి ఆయుధ పూజ నిర్వహించారు. వృత్తి పనివారంతా తాము ఉపయోగించే పనిముట్లను, యంత్రాలను వాహనాలను శుభ్రం చేసొని ఆయుధ పూజలు చేయడం అనవాయితీగా వస్తొంది. ఇలా చేయడం వల్ల దోష నివారణ జరిగి చేసే పనులు విజయవంతం అవుతాయని విశ్వసిస్తుంటారు. అందులో భాగంగా శుక్రవారం కొత్తవల్లి పోలీస్స్టేషన్లో ఉపయోగించే ఆయుధాలు, వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయదశమి పండుగ మండల ప్రజలు సుఖ సంతోషాలతో పండుగను అందరు బాగ జరుపుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ధనలక్ష్మి అలంకారంలో వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు

ఆదోనిలీగల్, అక్టోబర్11, ప్రభాతవార్త; ఆదోని పట్టణంలోని నగరేశ్వర ఆలయంలో కొలువుదీరిన వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా శుక్రవారం ధనలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో అమ్మవారిని ప్రత్యేక అలంకరించారు. పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది.

దసరా గ్రామోత్సవంలో అవాంఛనీయ సంఘటనలు జరిగితే కఠిన చర్యలు

ఆళ్లగడ్డ, అక్టోబర్ 11, ప్రభాతవార్తః ఆళ్లగడ్డ పట్టణంలో అమ్మవారిశాలలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 12వ తేది శనివారం రాత్రి జరిగే గ్రామోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి భద్రత ఏర్పాటు చేశామని, చట్ట వ్యతిరేక సంఘటనలకు ఏవరైనా పాల్పడితే కఠినచర్యలు తీసుకుంటామని ఆళ్లగడ్డ టౌన్ ఎస్ఐ షేక్ నగిన తెలిపారు. శుక్రవారం ఆయన తమ కార్యాలయంలో మాట్లాడుతూ దసరా పండుగను భక్తి శ్రద్దలతో జరుపుకోవాలని అమ్మవారి ఊరేగింపు సందర్భగా ట్రాఫిక్కు ఇబ్బందులు కలిగించినా, మద్యం సేవించి ఊరేగింపులో పాల్గొన్నా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ఆర్యవైశ్య కమిటీ సభ్యులను పిలిపించి గ్రామోత్సవ నిర్వహణపై తగుసూచనలు ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు.

పాములపాడు మద్యం దుకాణానికి 64 ధరఖాస్తులు

-నంద్యాల జిల్లాలోనే పాములపాడు దుకాణానికి అత్యధికంగా ధరఖాస్తులు

పాములపాడు, అక్టోబర్ 11, ప్రభాతవార్తః ప్రభుత్వం నూతన మద్యం పాలసీ విధానానికి శ్రీకారం చుట్టడంతో ఆశావాహుల నుండి తీవ్ర పోటీ నెలకొంది. జిల్లాలోనే పాములపాడు మద్యం దుకాణానికి అత్యధికంగా 64 మంది టెండర్లు వేయడం చర్చనీయాంశంగా మారింది. పాములపాడు మద్యం దుకాణానికి 64 మంది పోటీపడగా, ఆత్మకూరు సర్కిల్ పరిధిలో 13 దుకాణాలకు 240 మంది ధరఖాస్తు చేసుకోవడం గమనార్హం. ఈసందర్భంగా ఆత్మకూరు ఎక్సైజ్ సిఐ కిశోర్కుమార్ మాట్లాడుతూ ఈనెల 14న నంద్యాల జిల్లా కలెక్టరు కార్యాలయంలో ఉదయం 8 గంటల నుండి లాటరీ ద్వారా మద్యం దుకాణాల ఎంపిక ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిపారు. 16వ తేది నుండి మద్యం దుకాణాలు ప్రారంభించవచ్చని తెలిపారు. ఏది ఏమైనా పాములపాడు మద్యం దుకాణానికి తీవ్రపోటీ నెలకొనడంతో ఏవరికి వరిస్తుందోనని ఆశావాహులు ఎదురుచుస్తున్నారు.

మహిషాసురవర్ధిని అలంకరణలో బాలగంగమ్మ

బండిఆత్మకూరు, అక్టోబర్ 11, ప్రభాతవార్తః బండిఆత్మకూరు మండలంలోని వీవర్స్కాలనీ ఉన్న బాలగంగమ్మ అమ్మవారు దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో 9వ రోజు అయిన అశ్వయిజ శుద్ధ నవమిరోజు మహిషాసురవర్ధినిదేవి అలంకరణలో బాలగంగమ్మ అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. దీంతో అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి కాయకర్పూంతో మొక్కులు తీర్చుకున్నారు. అష్టభూజాలతో దృష్టుడైన మహిషాసురున్ని అమ్మవారు సంహరించింది ఈరూపంలోనే అని అందుకే నవదుర్గాలలో అత్యుగ్రహరూపమని ఈరోజు అమ్మవారు సింహాసనాన్ని అదిష్టించి ఆయుధాలను ధరించి మహాశక్తిగా భక్తులకు దర్శనమిస్తుందని గారెలు, బెల ంతో కలిపి నైవేద్యంగా పెట్టామని నిర్వాహకురాలు అదిలక్ష్మీ తెలిపారు. ఈనవరాత్రుల కార్యక్రమాలను అంజనమ్మ, రాములమ్మ, కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.

చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు

కొత్తపల్లి, అక్టోబర్ 11, ప్రభాతవార్తః గ్రామాల్లో చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆత్మకూరు గ్రామీణ సిఐ సురేష్కుమార్రెడ్డి కొత్తపల్లి, ఎస్ఐ కేశవ సూచించారు. వారు శుక్రవారం మండల పరిదిలోని ముసలమడుగు, సిద్దేశ్వరం, పాతమాడుగుల కపిలేశ్వరం గ్రామాల్లో పర్యటించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలు ఎంతో ప్రశాంతంగా ఉంటాయన్నారు. అలాంటి గ్రామాల్లో నాటుసారా తయారీ అమ్మకం, అసాంఘీక కార్యకలాపాల పేకాట, అక్రమ మద్యం అమ్మడం వంటి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఏవరైనా గ్రామాల్లో అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అందరు ఐక్యమత్యంగా శాంతియుతంగా ప్రశాంతవాతావరణంలో కలిసిమెలసి మెలగాలని సూచించారు. ఈకార్యక్రమంలో పోలీస్సిబ్బంది అయా గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బ్రహ్మణులను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే టిడిపి లక్ష్యం

కర్నూలు విద్య, అక్టోబర్ 11, ప్రభాతవార్తః

బ్రహ్మణులను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే టిడిపి లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ బ్రహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటరామరాజు అన్నారు. విజయవాడ గొల్లపూడిలోని రాష్ట్ర బ్రహ్మణ కార్పొరేషన్ కార్యాలయాన్ని మంత్రి సవిత సందర్శించి కార్పొరేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. చంద్రబాబు హయాంలో కార్పొరేషన్ ప్రారంభించి వారి ఆర్థికాభివృద్ధికి కృషిచేశారన్నారు. వారి అభివృద్ధికి కార్యక్రమాలు సిద్దం చేశామన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీ కృష్ణమూర్తి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎం కే నాగరాజు, మరియు జిల్లా అధ్యక్షులు వసంతకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్న్షిప్ పూర్తిచేసిన విద్యార్థులకు సర్టిఫికెట్స్

వెలుగోడు, అక్టోబర్ 11, ప్రభాతవార్తః మోడల్స్కూల్ విద్యార్థులు 100 రోజుల ఇంటర్న్షిప్ను పూర్తిచేశారు. ఇంటర్ మొదటి సంవత్సరం నుండి 26 మంది, పదవ తరగతి నుంచి 26 మంది విద్యార్థులు మొత్తం మోడల్స్కూల్ ఐటి నుంచి 52 మంది విద్యార్థులు ఇంటర్న్షిప్లో పాల్గొని లక్ష్మీ కంప్యూటర్స్, మీసేవా, గ్రామ సచివాలయంలో ఐటికి సంబంధించిన వివిధ సేవలు తెలుసుకున్నారు. ఇంటర్న్షిప్ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరిగింది. కార్యక్రమంలో ఒకేషనల్ ట్రైనర్ బి విజయసాగర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

పంట నమోదు వివరాలు సరిచూసుకోండి

-సామాజిక తనిఖీ కొరకు ముసాయిదా జాబితా ప్రదర్శన

వెలుగోడు, అక్టోబర్ 11, ప్రభాతవార్తః వెలుగోడు మండలంలోని రైతు సేవా కేంద్రాల్లో ఖరీఫ్-2024 పంట వివరాలను సామాజిక తనిఖీ కోసం ప్రదర్శించాలని రైతుల పంట నమోదు వివరాలను సరిగా ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలని వెలుగోడు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ పంట నమోదు పూర్తి అయింది. రైతుల జాబితా ఈనెల 11 నుంచి 16 వరకు ప్రతి రైతు సేవా కేంద్రంలో ప్రదర్శించనున్నట్లు చెప్పారు. ప్రతిరైతు చూసుకొని పేరు వీస్తీర్ణం, పంట నీటి వసతి ఇతర ఏమైనా పొరపాట్లు ఉంటే గ్రీవెన్స్ రూపంలో అర్జీ అందజేసి రైతుసేవా కేంద్రం సిబ్బందికి తెలియజేసి సరిచుసుకోవాలన్నారు. వెలుగోడు రైతు సేవాకేంద్రంలో ప్రదర్శించిన ముసాయిదా జాబితాను పరిశీలించిన గ్రామ ఏఒ పవన్కుమార్. ఆర్ఎస్కేల పరిధిలో గ్రామ సభలు నిర్వహించి పంటల వివరాలను నమోదు చేసుకున్న రైతుల వివరాలను చదివి వినిపిస్తామన్నారు. ఈకార్యక్రమంలో విఆర్వోలు సుగణపాల్, బాషా రైతు సేవాకేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ మహిషాసుర మర్దిని దేవి అలంకారంలో శ్రీ వాసవికన్యకాపరమేశ్వరిదేవి

వెల్దుర్తి,అక్టోబర్11,ప్రభాతవార్త : స్థానిక అమ్మవారిశాలలో శుక్రవారం శ్రీ వాసవికన్యకాపరమేశ్వరిదేవి శ్రీ మహిషాసుర మర్దిని దేవి(మహర్నవమి) అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.అపధర్మ అధ్యక్షులు సముద్రాల శ్రీరాములు అధ్యక్షతన ఆలయ ప్రధాన అర్చకులు యార్లపాటి విశ్వనాథశర్మ అర్చకత ్వమున శరన్నవరాత్ర మహోత్సవాల్లో భాగంగా వెల్దుర్తి మండల ఆర్యవైశ్యసంఘం,కార్యవర్గసభ్యులతో కలిసి అమ్మవారికి అభిషేకం ,కుంకుమార్చనతో పాటు ప్రత్యేక పూజలు కుటుంబ సమేతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అపధర్మ అధ్యక్షులు సముద్రాల శ్రీరాములు,తిరివీధి రాంప్రసాద్,వంశీధర్,తిరివీధి నారాయణ శెట్టి,తిరివీధి వెంకటరమేష్,సముద్రాల వెంకటేశ్వర్లు,అత్తులూరి సుబ్రహ్మణ్యం,అత్తులూరి సుధాకర్,టి.వి.కిషోర్,సముద్రాల సురేష్బాబు,తిరివీధి వెంకట సుధీంద్ర,ఎ.క్రిష్ణకిరణ్(ఏపి ఆర్యవైశ్య మహాసభయువజనసంఘం జనరల్ సెక్రటరీ),వెల్దుర్తి ఆర్యవైశ్యసంఘం కార్యవర్గ సభ్యులు ఒంగోలు సాయిప్రసాద్,ఎ.కళ్యాణ్,ఎన్.వి.ఎస్.నూకల వెంకటేష్,ఐడియా శివ,సంపత్,శ్రీధర్, కొట్రాకాంత్, గోద్దేశేషు, కార్గిక్,సంతోష్,అమ్మవారిశాల శీను తదితరులు పాల్గొన్నారు.

--శ్రీ మహిషాసుర మర్దిని దేవి అలంకారంలో భువనగాయత్రిదేవి...

వెల్దుర్తి పట్టణ సమీపంలోని కర్నూలురోడ్లో జాతీయరహాదారి ప్రక్కన వెలసిన శ్రీ భువనగాయత్రి శక్తిపీఠం ఆలయంలో శుక్రవారం దేవినవరాత్రుల్లో భాగంగా శ్రీ భువనగాయత్రి మాత శ్రీ మహిషాసుర మర్దిని దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.నవరాత్రుల సందర్భంగా అర్చకులు బాల క్రిష్ణస్వామి అర్చకత్వమున అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో భువనగాయత్రి శక్తిపీఠం ఆలయ ట్రస్ట్బోర్డ్ సభ్యులు జూలకంటి రఘునాథ్రెడ్డి,లక్ష్మీసరోజ,రాము ఆచారి,జగదీష్,రమణాచారి, హరిసింహానాయుడు,రమణాచలం,హరినాథ్,ఆచారి తదితరులు పాల్గొన్నారు.

గుంతలమయమైన పగిడ్యాల నందికొట్కూరు రోడ్డు

ఇబ్బందులకు గురవతున్న ద్విచక్ర వాహనదారులు
ప్రయాణికుల ఇబ్బందులను తీర్చండనీ వేడుకోలు

పగిడ్యాల, అక్టోబరు 11,ప్రభాతవార్త : పగిడ్యాల నుండి నందికొట్కూరు వెళ్లె రోడ్డు గుంతలమయం కావడంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రోడ్డుకు ఇరువైపుల గుంతలు పడటంతో ఎదురుగా ఏవాహనంవచ్చినా ఇబ్బందులు పడుతున్నారు. గుంతమయమైన రోడ్డు వల్ల తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ప్రమాదాలు జరగకుండా రోడ్డు మరమ్మతు ్లు చేపట్టాలనీ వాహనం దారులు, ప్రయాణికులు కోరుతున్నారు. శుక్రవారం వ్యవసాయ కార్మికసంఘం జిల్లా నాయకులు గుంతలమయమైన రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పగిడ్యాల నుండి నందికొట్కూరుకు వెళ్లె ప్రదాన రోడ్డు ఇటీవల కురిసిన భారీవర్షాలకు బీటిరోడ్డు శిథిలావస్థకు చేరుకుంది. ఈరోడ్డుపై లక్ష్మాపురం, ప్రాతకోట, గణపురం, సంకిరేణిపల్లె, బీరవోలు ఆంజనేయనగర్ గ్రామాలకు నిత్యం ఆటోలు, ద్విచక్రవాహనాలు, తోపాటు ర్టిసి బస్సుల్లో ప్రయాణికులు ప్రయాణం చేస్తూ అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఆటోకార్మికులకు దినదినగండంగా మారిందనీఎక్షణాన ఏప్రమాదం జరుగుతుందోనతనీ భయం గుప్పిట్లోపెట్టుకుని కాలం వెళ్లదీస్తున్నారన్నారు. ఇటీవల ఎంపిలు, ఎంఎల్ఏలురోడ్డుమార్గంలో జిల్లా ఉన్నతాధికారులు స్పందించి కనీసం నూతనంగా రోడ్డు నిర్మాణం ముందుగా రోడ్డుకు ఇరువైపుల గుంతలనైనా పూడ్చిప్రయాణికులు ఇబ్బందులకు గురికాకుండా చూడవలసిన బాధ్యత ఎంతైనావుందనీ అన్నారు. గుంతలు తక్షణమే పూడ్చిప్రమాదాలనునివారించాలనీ లేనిచో వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ప్రజలను సమీకరించి ఆందోళన చేపడతామనీ పక్కీర్సాహెబ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు బాబు, ప్రజాసంఘాల నాయకులు కార్పెంటర్ రఫీద్, చాకలి నాగన్న, ఆయాగ్రామాలకుచెందిన వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, నాగశేషులు, మాభాష, రమేష్, శాలు, మహ్మద్భాష తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో ప్రధానోపాధ్యాయుడు మృతి

దేవనకొండ,అక్టోబరు 11,ప్రభాతవార్త :

మండల పరిధిలోని కోటకొండ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న కృష్ణయ్య(55) అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందాడు. గత కొన్నిరోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ కర్నూలు ఆసుపత్రిలో కోలుకోలేక మృతిచెందినట్లు ఉపాధ్యాయ బృందం తెలిపారు. ఆయన మృతికి పాఠశాల ఉపాధ్యాయ బృందం తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

అబ్దుల్లాపురంలో ఘనంగా ముగిసిన టిటిడి ధార్మిక కార్యక్రమాలు

-భూతదయ పరమాత్మ కృపకు పాత్రులను చేస్తుంది

**వెలుగ

నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ రిటైర్డ్ ఉపాధ్యాయుడి ఘరానా మోసం

- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన
- ఒక్కొక్కరి నుంచి రూ.3లక్షలు వసూళ్లు చేసినట్లు బాధితుల ఆరోపణ
- ఆదోని,పత్తికొండ,ఎమ్మిగనూరు,ఆలూరులో 30 మంది బాధితులు

ఆలూరు రూరల్, అక్టోబర్11, ప్రభాతవార్త:
ఆలూరుకు చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ జిల్లాలో కాసా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో వివిధ దేవాలయాలు మరియు స్కూళ్లల్లో యోగా టీచర్లుగా ఉద్యోగాలు ఉన్నాయంటూ దాదాపు 30 మంది యువకులను నమ్మించి ఒక్కొక్కరి దగ్గర నుంచి రూ.3 లక్షలు వసూళ్లు చేశారంటూ బాధితులు తెలిపారు. రిటైర్డ్ ఉపాధ్యాయుడిని నమ్మి ఒక్కొక్కరు రూ.3లక్షల చొప్పున ఫోన్ పే ద్వారా అకౌంట్‌లో జమ చేశామని యువకులు తెలిపారు. 2021లో మాకు కాసా ఫౌండేషన్ దగ్గర ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ తమ దగ్గర నుండి రూ.3లక్షల చొప్పున తీసుకున్నారని, నంద్యాలలో యోగా స్కూల్‌లో ట్రైనింగ్ ఇప్పించారని పదిహేను రోజులు గడిచిన తరువాత అక్కడ ఉండే సిబ్బంది మీ ట్రైనింగ్ అయిపోయిందని, ట్రైనింగ్ కాలంలో అకామిడేషన్‌కు డబ్బులు చెల్లించాలని చెప్పారన్నారు. ఇదే విషయం పై ఇక్కడ ఉన్నటువంటి రిటైర్డ్ ఉపాధ్యాయుడిని అడగ్గా అక్కడ ట్రైనింగ్ అయిపోయిందని ఆ డబ్బు తాను చెల్లిస్తానంటూ అక్కడి నుండి వైజాగ్‌కు వెళ్లాలని చెప్పారన్నారు. వైజాగ్‌లో పదిహేను రోజుల ట్రైనింగ్ ఉంటుందని చెప్పడంతో వారు నంద్యాల నుండి తమ సొంత ఖర్చులతో వైజాగ్‌కు వెళ్లగా అక్కడికి వెళ్లిన తరువాత పదిహేను రోజులు మాకు సంబంధంలేని ట్రైనింగ్ ఇచ్చి అక్కడి నుండి మీరు బాసరకు వెళ్లితే బాసర సరస్వతి టెంపుల్‌లో సెక్యూరిటీ గార్డుగా ఉద్యోగాలు రెడీగా ఉన్నాయంటూ అక్కడికి పంపించారన్నారు. తమ కష్టానికి దొరికిందే అనుకుని తాము పెట్టిన ఖర్చులైన రావడం కోసం బాసర టెంపుల్‌లో సెక్యూరిటీ గార్డుగా ఉద్యోగాలు దొరికాయంటూ సంతోషించే సమయంలో పట్టుమని పది రోజులు కాకముందే మీరు ఇక్కడి వెళ్లిపోవాంటూ చెప్పడంతో దిక్కుతోచని స్థితిలో మూటముల్లే సర్దుకుని తమ సొంత గ్రామాలకు పయనమయ్యారు. ఎక్కడో మోసం జరుగుతుందని యువకులు మేల్కొని మోసపోయమంటూ రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడిని యువకులు మొత్తం నిలదీయగా మీరు చెల్లించిన మొత్తం కాసా ఫౌండేషన్‌కు ట్రాన్స్‌ఫర్ చేశానని వారు తెలిపారు. ఇదే విషయం పై పత్తికొండలో ఉన్నటువంటి బాధితుడు కోర్టులో కేసు వేయడంతో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు మరియు కాసా ఫౌండేషన్ చైర్మన్‌కు నోటీసులు పంపించినా కూడా కోర్టుకు హాజరుకాక పోవడంతో నిరుద్యోగులు మరింత రెచ్చిపోయారు. ఆ నిరుద్యోగ యువకులు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు ఇంటి చుట్టు తిరుగుతుండడంతో వారు చెల్లించిన రూ.3లక్షల్లో ఒక్కొక్కరికి రూ.2.50లక్షలు దశలవారిగా ఇచ్చుకుంటూ వచ్చారు. ఇంకా మిగిలిన డబ్బు ఇవ్వాలని అడగ్గా మీరు నంద్యాలలో యోగా క్లాస్, వైజాగ్‌లో ట్రైనింగ్ అలాగే బాసరలో సెక్యూరిటీ యూనిఫామ్‌కు మొత్తం పట్టుకుని ఇవ్వడం జరిగిందని చెప్పడంతో ఆ యువకులు చేసేదేమిలేక ఇచ్చికాడికి తీసుకుని వెలుతున్నారు. అయితే ఇందులో కొంత మంది ఉద్యోగాలు వస్తాయని ఆశతో ప్రైవేట్ వ్యక్తుల దగ్గర నుండి రూ.5ల నుండి రూ.10లకు వడ్డీకి తెచ్చి ఇస్తే ఇలా మోసం చేయడం తగదన్నారు. రిటైర్డ్ ప్రధానపాధ్యాయుడికి వచ్చే పింఛన్‌లో నుంచైనా డబ్బులు ఇప్పించాలని న్యాయస్థానాన్ని కోరతామని యువకులు తెలిపారు.

ఆర్టీఓ అధికారులమని దోపిడీకి యత్నించిన ముద్దాయిలు అరెస్ట్

- ముద్దాయిల వివరాలను వెల్లడించిన సీఐ శ్రీరామ్

ఆదోనిటౌన్, అక్టోబర్11, ప్రభాతవార్త:
ఆర్టీఓ అధికారులమని చెప్పుకుంటూ తిరుగుతూ లారీ డ్రైవర్, క్లీనర్‌ను బెదిరించి డబ్బుల వసూళ్లకు పాల్పడిన ఆదోని పట్టణంలోని అంబేద్కర్ నగర్‌కు చెందిన మాల అశోక్, పొట్లపాడు వీరేష్లను అదుపులోకి తీసుకున్నట్లు ఆదోని వన్‌టౌన్ సీఐ శ్రీరామ్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ముద్దాయిల వివరాలను ఆయన విలేకరులకు తెలియజేశారు. ఈనెల 7వ తేదీన రాత్రి 11:30 గంటల సమయంలో కేరళ రాష్ట్రం మలప్పురమ్ జిల్లా మొడపోకకు చెందిన లారీ డ్రైవర్ సుభీష , క్లీనర్ వినోద్‌లు (కేఏ01 ఏజే9676) నంబర్ గల లారీలో తాండూరు నుంచి నాపరాయి లోడును వేసుకుని తిరిగి వెళ్తూ ఆదోని పట్టణంలోని కొత్త బ్రిడ్జి దగ్గరకు చేరుకోగానే ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు రోడ్డుపై నిలబడి ఉండి సదరు లారీని ఆపి తాళాలు తీసుకుని, వారు ఆర్టీఓ అధికారులమని లారీ రికార్డులు చెక్ చేయాలని చెప్పి బెదిరించి సదరు బండిని వదలాలి అంటే తమకు రూ.లక్ష ఫోన్ పే చేయాలని డిమాండ్ చేశారు. అంత డబ్బు లేదు అన్నందుకు క్లీనర్ వినోద్‌కు చెందిన ఫోన్ తీసుకుని కిందకు పడేయగా, సెల్‌ఫోన్ డిస్‌ప్లే పగిలిపోయింది. లారీ డ్రైవర్, క్లీనర్‌పై దౌర్జన్యం చేస్తూ చేతులతో చెంపమీద, మెడమీద కొడుతుండగా డ్రైవర్, క్లీనర్ వారి బారి నుంచి తప్పించుకునేందుకు గట్టిగా కేకలు వేశారు. అటువైపుగా వెళ్లే వారు వారి వద్దకు వచ్చే సరికి వారు అక్కడి నుంచి పారిపోయారని డ్రైవర్ సుభీష్ తెలిపారు. డ్రైవర్ సుభీష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆదోని వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టామన్నారు. ఈ కేసులో ముద్దాయిలు అయిన ఆదోని పట్టణంలోని అంబేద్కర్‌నగర్‌కు చెందిన మాల అశోక్, పొట్లపాడు వీరేష్‌లను పట్టణంలోని తిమ్మారెడ్డి ప్రాంతంలో అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. వారిని రిమాండ్‌కు తరలిస్తున్నట్లు సీఐ తెలిపారు. ఎవరైనా ప్రజలను ఇబ్బందులకు గురి చేసినా, వాహనదారులను బెదిరించినా అలాంటి వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

నిత్యావసర సరుకుల కోసం ప్రత్యేక కౌంటర్లు

నంద్యాల,అక్టోబరు 11,ప్రభాతవార్తప్రతినిధి
రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిత్యావసర వస్తువులు సరసమైన ధరలకు అందించేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని జాయింట్ కలెక్టరు విష్ణుచరణ్ చెప్పారు. శుక్రవారము నంద్యాల పట్టనంలో శ్రీనివాసనగరు సెంటరు సమీపములో రైతు బజారులో పౌరసరఫరా శాఖ ఏర్పాటు చేసిన ప్రత్యేక విక్రయ కేంద్రాలను జాయింట కలెక్టరు విష్ణుచరణ్ ప్రారంబించారు. ఈ సందర్బముగా జేసి మాట్లాడుతూ బహిరంగా మార్కెట్‌లో పామ్‌అయిల్ సన్ ఫ్లవర్ నూనెలు అదిక దరలు వున్న నేపథ్యంలో నూనె మిల్లుల యజమానులు వ్యాపారులతో మట్లాడి వినయోగదారులకు సరసమైన ధరలకు అందించేందుకు వీలుగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు. నంద్యాల పట్టణంలోని శ్రీనివాసనగరులోని రైతు బజారు టెకో ంక మార్కెట్ యార్డ్‌లో ప్రత్యేక విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసి వినియోగదారులకు అందిస్తున్నామ న్నారు. అలాగే అత్మకూరులో రెండు కేంద్రాలు, నందికోట్కూరు బనగానపల్లె మండలాల్లో కేంద్రాలల్లోనే ప్రత్యేక విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. సన్ ఫ్లవర్ లీటరు 124రూపాయలు పామ్ అయిల లీటరు 110 చొప్పున ప్రత్యాక కౌంటర్లల్ల విక్రయిస్తునట్లు జేసి చెప్పారు.

మహిషాసుర మర్ధినిగా అమ్మవారు

నందికొట్కూరు, అక్టోబర్ 11,ప్రభాతవార్త:

దేవీ శరన్నవరాత్రుల మహోత్సవాల సంధర్భంగా శ్రీవాసవి కన్యకా పరమేశ్వరీదేవి ప్రత్యేక అలంకారంలో మహిషాసురమర్థినిగా భక్తులకు దర్శశన మిచ్చారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం సుప్రభాత సేవా, కార్యక్రమంతో పాటు గణపతి హోమం,నవగ్రహా హోమం, వాసవి హోమము, చండిహోమము, పూర్ణాహుతి, మహామంగళ హారతి అర్చకులు సురేష్‌శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. అభిషేకాలు, హోమాలు, కుంకుమార్చనలు చేశారు.ఈ కార్యక్రమంలో యువజన సంఘం, వాసవి మహిళా మండలి, వాసవిసేవాధళ్, ఆవోపా మరియు మిత్ర సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

- జిల్లా కలెక్టరు పి రంజిత్ బాషా
కర్నూలు విద్య, అక్టోబర్ 11, ప్రభాతవార్తః
అమ్మవారి అనుగ్రహంతో జిల్లా ప్రజలంతా ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని జిల్లా కలెక్టరు పి రంజిత్ బాషా జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. చేడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగ అని జిల్లా ప్రజలంతా భక్తిశ్రద్దలతో ఆనందంగా జరుపుకోవాలని కలెక్టరు తెలిపారు. దుర్గామాత ఆశీస్సులతో జిల్లా ప్రజలంతా సుఖసంతోషాలతో సిరి సంపదలతో తులతుగాలని ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు సిద్దించాలని కలెక్టరు ఆకాంక్షించారు.

శ్రీ రాజరాజేశ్వరీదేవి అలంకరణలో శ్రీశ్రీశ్రీ కాళికామాత

ఆళ్లగడ్డ, అక్టోబర్ 11, ప్రభాతవార్తః
ఆళ్లగడ్డ విశ్వరూప నగర్‌లో వెలసిన శ్రీశ్రీశ్రీ కాళికామాత ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఆలయ కమిటీ అధ్యక్షుడు ప్రముఖ శిల్పి దురగడ్డ రవీంద్ర ఆచారి, మహిళా కమిటీ అధ్యక్షురాలు దురగడ్డ అనురాధ, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో 9వ రోజు శుక్రవారం ఉదయం సుప్రభాతం, అభిషేకం చేశారు. అనంతరం ప్రధాన అర్చకులు చంద్రశేఖర ఆచారి అమ్మవారికి పట్టువస్త్రాలు, అభరణాలు వివిధ రకాల పుష్పాల చేత రాజరాజేశ్వరదేవిగా అలంకరించారు. ఈసందర్భంగా ఎన్‌వి లక్ష్మీదేవి, ఎన్‌వి వీరబ్రహ్మేంద్ర ఆచారి ఎన్‌వి ఆర్ నరసింహాచారి దురగడ్డ బద్రి నారాయణ ఆచారి ధర్మపత్ని దురగడ్డ విజయలక్ష్మీ ఉభయదారులుగా వ్యవహరించి అమ్మవారికి పూజలు నిర్వహించారు. శ్రీరాజరాజేశ్వరీదేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మహిళా కమిటీ సభ్యులు యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి బాలిక తప్పకుండా చదువుకోవాలి

- అడపిల్లల్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత
- బాల్య వివాహాలు చేసుకోకండి
- చట్టాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలి
- జిల్లా కలెక్టరు పి.రంజిత్ బాషా
కర్నూలు హాస్పిటల్, అక్టోబర్ 11, ప్రభాతవార్తః
సమాజంలో ప్రతి బాలిక చదువుకోవాలని, అడపిల్లల్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని జిల్లా కలెక్టరు పి రంజిత్ బాషా పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్‌హాల్‌లో సమగ్ర మహిళా శిశు అభివృద్ది సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ బాలిక దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు, జాయింట్ కలెక్టరు డా.బి.నవ్యలు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బేటి బచావో బేటి పడావో అనే కార్యక్రమాన్ని ఉద్యమ స్ఫూర్తితో అమలు చేస్తుందన్నారు. అడపిల్లలి న్ రక్షించుకోవాలని, మంచి చదువులు చదివించాలన్నది ఈకార్యక్రమ ఉద్దేశమని కలెక్టరు పేర్కొన్నారు. మాతృ గర్భం నుంచి అడపిల్లలకు రక్షణ లేని పరిస్థితి నుంచి ప్రతి దశలో వారిని కాపాడుకుంటూ చదువుతో మంచి భవిష్యత్తును అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషిచేస్తున్నాయని కలెక్టరు పేర్కొన్నారు. సమాజంలో నేడు మహిళలు పురుషులతో సమానంగా అన్నిరంగాల్లో రాణిస్తున్నారన్నారు. అలాగే మన దేశ రాష్ట్రపతి ఒక మహిళా కావడం గర్వకారణమని కలెక్టరు తెలిపారు. శిశు గృహ, బాల సదన్, మిషన్ వాత్సల్య వంటి పథకాల ద్వారా తల్లి దండ్రులు లేని పిల్లలకు అనాధ పిల్లలను రక్షించుకోవడంతో పాటు వారికి విద్యను అందించేవిధంగా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టరు వివరించారు. బాలికలు, మహిళలు చట్టాల పట్ల పూర్తి అవగాహన పెంపొందించుకోవాలన్నారు. గర్భిణి స్త్రీలకు స్కానింగ్ చేసి లింగనిర్ధారణ పరీక్షలు చేయడం, అడపిల్ల అని తెలిసి అబార్షన్ చేయడం, బాల్య వివాహాలు చేయడం నేరమని వీటిని చట్టాలు, శిక్షలు ఉన్నాయని వీటి గురించి తెలుసుకోవాలన్నారు. జాయింట్ కలెక్టరు బి నవ్య మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో రాణించే సామార్థ్యం ఉందన్నారు. బాలికలు విద్యపై దృష్టిపెట్టి అభివృద్ధిని సాధించేందుకు పోటీతత్వంతో ముందడుగు వేయాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో మహిళలకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా అభివృద్ధి సాధించాలని సూచించారు. ఐసిడిఎస్ పిడి వెంకటలక్ష్మీ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం ఈరోజు అంతర్జాతీయ బాలికల దినోత్స వాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. బాలికల సంరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషిచేస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఈఓ నాసరరెడ్డి, డిఎస్పీ శ్రీనివాస ఆచారి తదతరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు రేంజ్‌లో డ్రోన్ కెమెరాలతో వేటగాళ్ల అన్వేషణ

: ప్రత్యేక టీమ్‌లతో అటవీశాఖ ఆధ్వర్యంలో పెట్రోలింగ్
: విజయదశమి పండుగ సందర్భంగా అడవి మాంసాలను నిషేదంపై ఉక్కుపాదం
: వన్యప్రాణుల సంరక్షణనే లక్ష్యంగా విధులు నిర్వహిస్తాం

ఆత్మకూరు,అక్టోబర్11,ప్రభాతవార్త: నల్లమల అటవీ ప్రాంతంలో కొందరు వేటగాళ్లు మూగజీవాలను వేటాగాళ్ల ఉచ్చులో బలై పోతున్న వన్యప్రాణులను సంరక్షణ చేసే విదంగా ఈనెల 14వతేది వరకు అటవీశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక టీమ్‌లుగా ప్రతిరోజు పెట్రోలింగ్ చేసేందుకు సిద్దమవుతున్నామని ఆత్మకూరు రేంజ్ అధికారి పట్టాబి శుక్రవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు రేంజ్ పరిధిలో రెండు టీమ్‌లను ఏర్పాటు చేసి గువ్వలకుంట్ల నుంచి శివపురం వరకు ఒక టీమ్, ముసలిమడుగు నుంచి క్రిష్ణా రివర్వు వరకు మరో టీమ్‌ను ఏర్పాటు చేశామని అన్నారు. అడవికి సమీపంలోని గ్రామీణ ప్రాంతాలలో వన్యప్రాణుల వేటగాళ్లను పసికట్టేందుకు ప్రతి రోజు అటవీశాఖ సిబ్బందితో కలసి అన్వేషణ కొనసాగిస్తున్నామన్నారు. ముఖ్యంగా అటవీ ప్రాంతంలో 5కి.మీ పరిధిలో వేటగాళ్లను అనుమాన స్పదంగా అడవిలో సంచరిస్తున్న వ్యక్తులను గుర్తించేందుకు డ్రోన్ కెమెరాల ద్వారా ప్రత్యేక దృష్టి కొనసాగిస్తున్నామని వివరించారు. వన్యప్రాణుల సంరక్షణ కోసం ఆత్మకూరు వన్యప్రాని డివ్యూటి డైరెక్టర్ సాయిబాబ ఆదేశాల మేరకు తమ రేంజ్ పరిధిలో జరిగే వన్యప్రాణుల అడవి మాంసం నిషేదంపై అటవీశాఖ ఉక్కుపాదం మోపిందని అన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు విజయదశమి పండుగను పురష్కరించుకోని ప్లిలపాపాలతో సంతోషంగా ఉండాల్సిన సమయంలో అనవసరంగా అడవిలో మూగజీవాలను వేటాడి వాటి ప్రాణాలను తీసి మాంసంగా విక్రయాలు జరిపితే అటవీ హక్కుల చట్టాలతో పండుగ రోజు అంతా కేసుల చుట్టు తిరగాల్సిన పరిస్థితి తెచ్చుకోవద్దని అన్నారు. సమాచారం ఉంటే ప్రజలు తక్షణమే అటవీశాక అధికారులకు ఇవ్వాలని రేంజర్ పట్టాబి ప్రజలకు తెలియజేశారు.

అపదలో వున్నవారికి భూమా కుటుంబం అండగా ఉంటుంది

- ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ

ఆళ్లగడ్డ, అక్టోబర్ 11, ప్రభాతవార్తః అపదలో వున్న వారికి భూమా కుటుంబం ఎల్ల వేళలా అండగా ఉంటుందని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ అన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గం రుద్రవరం మండలం టిడిపి సీనియర్ నాయకుడు పోలా గురుమూర్తి భార్య అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ శుక్రవారు గురుమూర్తి ఇంటికి వెళ్లి అనారోగ్యంతో బెడ్ రెస్ట్‌లో ఉన్న ఆయన భార్యను పరామర్శించారు. అనంతరం పోలా గురుమూర్తితో మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించమని మెరుగైన వైద్యం కోసం అవసరమైతే తమను సంప్రదించాలన్నారు. అపదలో ఉన్నవారికి భూమా కుటుంబం ఎల్ల వేళలా అండగా ఉంటుందని ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ తెలిపారు.

జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

-రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్
కర్నూలు విద్య, అక్టోబర్ 11, ప్రభాతవార్తః
అమ్మవారి ఆశీస్సులతో జిల్లా ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కుటుంబ సభ్యులతో ఆనందంగా పండుగ జరుపుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, పుడ్‌ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. చేడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగ సందర్భంగా రాష్ట్రం, జిల్లా అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించాలని ప్రతి కుటుంబానికి విజయాలు లభించాలని, ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని, సుభిక్షంగా ఉండాలని మంత్రి ఆకాంక్షించారు.

జంకేర్ కామినేని హాస్పిటల్‌లో వరల్డ్ అర్థరైటిస్ డేపై అవగాహన సదస్సు

కర్నూలు హాస్పిటల్, అక్టోబర్ 11, ప్రభాతవార్తః
కర్నూలు నగరంలోని కొత్తబస్టాండ్ ఎదురుగా జంకేర్ కామినేని హాస్పిటల్‌లో వరల్డ్ అర్థరైటిస్ డేపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డా.రవిబాబు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 12న వరల్డ్ అర్థరైటిస్ డే జరుపుకుంటారని తెలిపారు. అర్థరైటీస్‌లో వందరకాల జబ్బులు ఉన్నాయని తెలిపారు. అందులో ఒస్టియో అర్థరైటీస్ రూమాటాయిడ్ అర్థరైటిస్ వంటి రోగాలు ఉన్నాయి. సర్వే రిపోర్టు అధారంగా ఈవ్యాధులు ప్రపంచ వ్యాప్తంగా 350మిలియన్ల వ్యక్తులను ప్రభావితం చేస్తున్నాయని పేర్కొన్నారు. అర్థరైటీస్ యొక్క లక్షణాలు, సంకేతాల గురించి అవగాహన పెంచుకోవడం వ్యాధి నిర్వహణ గురించి ప్రోత్సహించడం,మెరుగైన చికిత్స కోసం సరైన ఆసుపత్రిని ఎంచుకోవడం కూడ కీలమన్నారు. ఈసదస్సులో జంకేర్ కామినేని ఆసుపత్రి ఎండి డా.చంద్రశేఖర్ మాట్లాడుతూ తమ ఆసుపత్రిలో ఇప్పటి వరకు 605 అర్థోకేసెస్, 428 పిఆర్పీఎస్, 168 ట్రామా, 180 సోల్డర్ అర్థోస్కోపి, 172 నియార్థోస్కోపి, 70 టికేఆర్, 15 టిహెచ్‌ఆర్ కేసేస్‌ను విజయవంతంగా చేశామని చెప్పారు. కార్య క్రమంలో జంకేర్ కామినేని ఆసుపత్రి ఎండి సిఈఓ చంద్రశేఖర్, డా.రాఘవేంద్ర ఎండి కార్డియాలజిస్టు, డా.రాంమోహన్‌రెడ్డి హెచ్ఓడి ఎమర్జేన్సీ, డా.మాధవి, డా.గణేష్, జనరల్ మేనేజర్ నదీమ్, డా.కిమ్ కౌల్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

దసరా వచ్చిందంటే ఎక్సైజ్ అధికారులకు పండగే పండగ

ఆలూరు రూరల్, అక్టోబర్11, ప్రభాతవార్త:
ఆలూరు నియోజకవర్గంలో హోళగుంద మండలం శ్రీ మాలమల్లేశ్వరస్వామి దేవరగట్టు బన్ని ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఇక్కడి భక్తులే కాకుండా నలుమూల గ్రామాల నుంచి, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు శ్రీ ఉత్సవాల్లో పాల్గొంటారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లా అధికారులు బన్ని ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలో చోటు చేసుకోకుండా బందోబస్తు నిర్వహిస్తారు. అలాగే నెరనిక, నెరనిక తండా, కొత్తపేట, అరికెర గ్రామాల్లో నాటుసారా విస్తృంగా తయారవుతుండడంతో ఎక్సైజ్ అధికారులు జిల్లా అధికారుల ఆదేశాల మేరకు దాడులు చేస్తుంటారు. బన్ని ఉత్సవాలకు వచ్చే ఎక్సైజ్ సిబ్బందికి అకామిడేషన్ సమకూర్చాల్సిన నేపథ్యంలో విచ్చలవిడిగా ఆలూరులో నాటుసారా మరియు కర్ణాటక మద్యం అమ్ముతున్నా వారి తూతూ మంత్రంగా దాడులు చేస్తూ ఒకరిద్దరినో అరెస్ట్ చూపిస్తూ వెంటనే స్టేషన్ బెయిల్ ఇస్తూ దాడిలో సమయంలో దొరికిన మద్యాన్ని పట్టుబడ్డ వారిచే అమ్మించి వచ్చిన డబ్బులతో ఎక్సైజ్ సిబ్బంది అకామిడేషన్‌కు ఖర్చు చేసుకుంటున్నారు. ఇదే విషయం పై ఎక్సైజ్ సీఐ మాధవీలతను వివరణ అడగ్గా మేం సిబ్బందితో కొంచెం బిజీగా ఉన్నాం మీకు మళ్లీ కాల్ చేస్తామని ప్రభాతవార్తకు తెలిపారు.

నకిలీ సిబిఐ వలలో డాక్టరు రామయ్య రూ 38లక్షలు హంపట్..!?

నంద్యాల, అక్టోబరు 11,ప్రభాతవార్తప్రతినిధి
నంద్యాల పట్టణంలోని నకిలీ సిబిఐల వలలో డాక్టరు రామయ్య చిక్కి పోయిన రూ 38లక్షలు సమర్పించుకున్న వైనము చోటకు చేసుకుంది. నంద్యాల పట్టణంలోని పద్మావతి నగరులో రాహుల్ అసుపత్రి అదినేత డాక్టరు రామయ్యకు గురువారము రాత్రి సిబిఐ కార్యాలయలం నుండి అంటూ పోన్ చేస్తున్నాము డిల్లీట నీపై చీటింగ్ కేసు నమోదు అయిందనరి నకిలీ సిబిఐ అదికారులు పోన్ చేయడము జరిగింది. దీనికి బెదిరిపోయిన డాక్టరు రామయ్య వారి ఖాతాకు రూ 38లక్షలు సమర్పించున్నట్లు తెలుస్తోంది సైబర్ నేరాగాళ్లు సిబిఐ కార్యాలయం నుండి అంటు మీరు చేస్తున్న అవినీతి మొత్తం మా దగ్గర చిట్టా ఉందని బెదిరించారు. దీనికి బెదిర పోయిన డాక్టరు వారిని బుజ్జగించే పనిలో పడటముతో వారు దర్జాగా వారి కావాల్సిన మొత్తాన్ని అయనకు తెలిపారు. రూ 38లక్షలు పలానా కాతాకు జమ చేయాలని అదేశించడముతో అయన అఖాతాకు డబ్బులను జమ చేశారు.తర్వాత విషయం తెలుసుకున్న రామయ్య మోసం జరిగిందని గ్రహించి పోలీసులకు పిర్యాదు చేశారు.

యస్‌పి కార్యాలయం లో ఘనంగా అయుదపూజ

నంద్యాల, అక్టోబరు 11,ప్రభాతవార్తప్రతినిధి
.జిల్లా పోలీసులు కార్యాలయంలో యస్‌పి అదిరాజ్‌సింగ్‌రాణా, అదనపు యస్‌స్‌ని యుగందర్‌బాబు నేతృత్వంలో ఘనంగా యుదపూజ నిర్వహించారు. జిలా పోలీసు కార్యాలయం నందుగల అయుధ00ది6గరము నందు దుర్గామాతకు అత్యంత భక్తి శ్రద్దలతో జిల్లా ప్రజలు, మరియు జిల్లా రాష్ట్ర పోలీసులుసుఖశాంతులతో ఉండాలని అకాంక్షిస్తూ జిల్లా యస్‌పని అదిరాజ్ సింగ్ రాణా, అదనపు యస్‌పి యుగందరుబాబు ప్రత్యేకంగ ఖపూజలు చేశారు. పోలీసులు అయుదాగారాంలోని పోలీసులు వైనందిక విదుల్లో వినయోగించే అన్న రకాల అయుదాలకు మరియు మోటారు ట్రాన్స్‌పోర్టు విబాగంలోని వివిద రకాల వాహనాలకు ఎటువంటి అటంకాలు ఎదురు కాకుండా ప్రార్థిస్తూ సూజాలు కార్యాక్రమాలు నిర్వహించారు.

బారీ తుపాన్.. ప్రజలందరు అప్రమత్తంగా ఉండండి

నంద్యాల, అక్టోబరు 11,ప్రభాతవార్తప్రతినిధి

బంగాళాఖాతం ఏర్పడిన అల్పపీడన కారణంగా ఈనెల 13నుండి జిల్లాలో బారీ వర్సాలు కురిసే అవకాశము ఉందని ఎలాంటి అవంగచనీయ సంఘటనలు జరుగకుండా అన్ని రకాల జాగ్రత్త చర్యలు తీసుకోవాలనిజిల్లా కలెక్టరు రాజకుమారి సంబందిత అదికారులనరు అదేశించారు.లోతట్లు ప్రాంతాల్లో నివసించే ప్రజలను అప్రమత్తం చేయాలని అమె సూచించారు. గ్రామాల్లో ఉన్న మట్టి మిద్దెలు సంక్షేమ వసతి గృహాలు పాఠశాల భవనాలపై ప్రత్యేక దృష్టి సారించి ఎలాంటి అవంచనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని కలెక్టరు అదేశించారు. జిల్లాఓ బారీ వర్సాలు పడే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపద్యములో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అమె ఒక ప్రకటనలో తెలిపారు.

అకాలవర్షంతో తడిసిముద్దైన మొక్కజొన్న ..!

: వర్షం కొందరికి మోదం కొందరికి ఖేదం
: ఆందోళన చెందుతున్న రైతాంగం
**పగిడ్యాల, అక్టో